1926 స్థాపితము రిజిస్టర్ నం వి౪౪

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 11 - :: హైదరాబాద్ గురువారం 11 - 1 - 1962 :: - 4 పేజీలు 7 నయాపైసలు

భిలాయ్ కార్మికునికి రు. 5వేలు బహుమానం

న్యూఢిల్లీ, జన 10: తోటి కార్మికుని ప్రాణం రక్షించడంలో సమయస్ఫూర్తి అసాధారణమైన ధైర్యసాహసాలు చూపించినందుకుగాను భిలాయ్ ఉక్కు కర్మాగారంలోని బ్లాస్టు ఫర్నేసు యూనిట్‌కు చెందిన శ్రీ విభూతిసింగ్‌కు భిలాయ్ ఉక్కుకర్మాగారంవారు రు. 5 వేల నగదు బహుమానం ఇచ్చారు. బహుమతి ప్రదానంచేస్తూ జనరల్ మేనేజర్ శ్రీ గుకుపేన్ యీ బహుమతి శ్రీ విభూతిసింగ్ నేనకు పరిగణనగా మాత్రమే ఇవ్వబడుతున్నదని చెప్పారు. శ్రీ విభూతిసింగ్‌కు ఇచ్చిన ఈ నగదు బహుమానం హిందూస్థాన్ ఉక్కు కంపెనీ మేనేజిమెంటు కమిటీవారు మంజూరు చేశారు.

కాంగో పార్లమెంటు ఆదేశానికి గిజెంగా నిరాకరణ

లియొపాల్డువిల్, జనవరి 10

కటియంగేల్ రాష్ట్రంలో కూడా కటాంగాలోవలెనే ప్రత్యేక కాంగోరణ జానవస్తున్నందున ఆరాష్ట్రాన్ని అధీనంలో ఉంచుకొన్న కాంగో ఉప ప్రధాని గిజెంగా కాంగోపార్లమెంటుముం 48 గంటలలో హాజరు కావాలని గత సోమవారంనాడు కాంగో పార్లమెంటు ఒక తీర్మానము చేసింది. అయితే గిజెంగా కాంగో పార్లమెంటు ఆదేశాన్ని నిరాకరించాడు. తాను స్టేన్లివిల్ (కటియంగేల్ రాష్ట్ర రాజధాని)లోనే ఉంటానని లియొపాల్డువిల్ రాననీ గిజెంగా తెలియజేశాడు.

సగం సీట్లకు కూడా నిలువలేని పార్టీలు ఏమి సాధిస్తాయి?

దాదాపు 2 లక్షల లోటుతో హైదరాబాదు మునిసిపల్ బడ్జెట్

కొత్తపన్నులు విధించకుండా బకాయల వసూలుకు దృఢ నిర్ణయం

హైదరాబాద్, జన 10

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం నేడు సర్వసభ్య సమావేశంలో రు. 2,36,891 లోటు తో 1962-63 బడ్జెటును కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టింది

1962-63 ఆదాయం 1,81,65,124 అని, వ్యయము రు. 1,84,22,085 అని అంచనా వేయబడింది. లోటును భర్తీ చేయుటకు క్రొత్త పన్నులు విధించుటగా వీ, ప్రస్తుత పన్ను విధానాన్ని మార్చుచేయుటగాని జరుగదు. ఇంత వరకే పిలైనంతవరకు పన్నులువిధించబడినవని, ప్రజలు పన్నుల భారం మోయలేకున్నారని స్థాయీ సంఘం అభిప్రాయపడింది. జీవనపరిమాణము పెరిగినందున కమీషనర్ సూచించినట్లు అస్థాయి పన్నును పెంచుటకు గాని, యితరపన్నులు విధించుటకు గాని యింతవరకు వసూలు కాకుండా పేరుకుపోయిన ఆస్తిపన్నులను వసూలుచేయుటకు శీఘ్ర ఉద్యమ మారంభించాలని స్థాయీ సంఘం సూచించింది.

రు. 89,76,810 ఆదాయము, అందే వ్యయముతో గూడిన నిజాంబాద్ డివిజన్ బడ్జెటును గూడ స్థాయీ సంఘాధ్యక్షులు సమర్పించారు.

ఆబిడ్ రోడ్డులో రద్దీని తగ్గించుటకు రు.150 వేల వ్యయంతో ఒక సబ్ వేను మరొకలక్ష వ్యయంతో స్విమ్మింగ్ పూల్‌ను నిర్మించుటకు హైదరాబాద్ బడ్జెట్ లో కేటాయింపు జరిగింది. క్రొత్తరోడ్లకు, మురికి కాలువలకు ఆటస్థలాలకు, ఉద్యాన వనాలకు, వీధి దీపాలకు, యితర సౌకర్యాలకై రు. 22.96 లక్షలు వ్యయపరచ సంకల్పించబడింది.

డోమల్‌గూడ, మలక్‌పేటలలో స్వల్పాదాయ గృహనిర్మాణానికి రు.11,69,865 చాదర్‌ఘాట్ తదితర మురికి పేటలనిర్మూలనకు రు.4,25,000 కేటాయించబడినవి.

మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచుటకు అవకాశం లేనందున ప్రభుత్వమిస్తున్న గ్రాంటును కొనసాగించుటేగాక పెంచాలని స్థాయీ సంఘం కోరింది. ప్రస్తుతం రు.10,28,000 ప్రభుత్వం గ్రాంటుగా యిస్తున్నది.

శ్రీ అశోక్ మెహతా ధోరణిపట్ల ప్రధాని ఆశ్చర్యం

న్యూఢిల్లీ, జనవరి 10

కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశము నేడు యిచట జరిగింది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సమావేశములో ప్రసంగిస్తూ యీమధ్య సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా పంజాబీ సూబా ఉద్యమాన్ని తిరిగి బలపరుస్తూ చేసిన ప్రసంగంపట్ల ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

జనవరి 8వ తేదిన అమృత్‌సర్‌లో ప్రజా సోషలిస్టుపార్టీ ఎన్నికల ఉద్యమాన్నారంభిస్తూ శ్రీ అశోక్ మెహతా పంజాబీ సూబాను సమర్థించారు. శ్రీ అశోక్ మెహతా రాజకీయ బురఖా వేసుకొనిన మతపాశిక ఆకాలీ ఉద్యమాన్ని తిరిగి బలపరచుచున్నారని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సభ్యులు శ్రీ నెహ్రూకు తెలుపగా ఆయన ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

24 గురు సభ్యుల్లో ముగ్గురు మాత్రమే నేటి సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల్లో ఆర్థిక సహాయాన్ని అందజేయాలని 6 గురు అభ్యర్థించగా యీసమావేశం విలువబడింది. ఆర్హులైన వారికి ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తగలవారికి రు. 3000 వరకు ఋణమియాలని నిర్ణయించబడింది.

బర్మా ప్రధాని యునుతోపాటు బనారసును దర్శించిన తర్వాత యీ నెల 18 న గోరఖ్‌పూర్, డియోరాలలో వర్యటిస్తానని ప్రధాని తెలిపారు. శ్రీ అశోక మెహతా డియోరానుండి లోకసభకు పోటీచేస్తున్నారు.

ప్రేలుడువల్ల 6గురి మరణం

మరో 5 గురికి గాయాలు

ధాయిబాసా (బిహార్), జన 10

సింగ్‌భంగనుల సమీపాన గువాలో ప్రేలుడు పదార్థాల ఉత్పత్తి కేంద్రములో సంభవించిన ప్రేలుడువల్లరిగురు మరణించారని, మరో 5 గురికి శరీరం కాలిందని ఇచటికి సమాచారమందింది.

ఈ వారాంతమున కార్మికులు తుపాకిమందును చూర్ణము చేయుచుండగా ప్రేలుడు సంభవించిందట.

.....

జనరల్ ఛాంగ్ డొయాంగుకుమరణశిక్ష

ఒక దక్షిణ కొరియా న్యాయస్థానం విధింపు

సియోల్, జన 10

దక్షిణ కొరియా రహస్య సైనిక ముఠా మాజీ నాయకుడు జనరల్ ఛాంగ్ డొయాంగ్‌కు ఒక దక్షిణ కొరియా సైనికన్యాయస్థానం నేడుమరణశిక్ష విధించింది.

జనరల్ ఛాంగ్ డొయాంగ్ విప్లవ వ్యతిరేక చర్యలలో పాల్గొన్నాడని ఆరోపించబడింది. గతజులైలో ఛాంగ్ డొయాంగ్‌ను తన క్రింది అధికారి జనరల్ పార్క్ చుంగ్ హి పదవీభ్రష్టునిచేసి స్వయంగా నాయకత్వం వహించాడు.

ఛాంగ్ డొయాంగ్‌కు సహాయపడినారని ఆరోపించబడిన మరో 25గురికి గూడ నేడు శిక్షవిధించబడింది. మరో 9 గురిని విడిచిపెట్టారు. 15 గురిలో ఛాంగ్ కార్యదర్శిగానున్న కర్నల్ లీహోయ్ యాంగుకు మరణశిక్షవిధించబడింది. 14 గురికి 6 నుండి 15 సంవత్సరాల వరకు కారాగార శిక్షలువిధించబడినవి.

మిగతా ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

నామినేషన్ తేదీకి ముందే ప్రకటించబడవచ్చని ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాద్, జనవరి 10

అపరిష్కృతముగా నున్న 76 మంది (70 శాసనసభ, 6 పార్లమెంటు) ఆంధ్రకాంగ్రెసు అభ్యర్థుల జాబితా విషయములో తాను శ్రీలాల్‌బహాదుర్ శాస్త్రి, శ్రీమతిఇందిరాగాంధి శ్రీధేబర్‌తో కలిసి తన అభిప్రాయాలను వెల్లడించానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య పాట్నానుండి నేడు ఇచటికి తిరిగి వచ్చిన తరువాత విలేఖరులతో చెప్పారు.

పై నాయకులతో శ్రీ సంజీవయ్య చర్చించినపుడు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాల్ కూడ ఉన్నారట.

"అభ్యర్థుల విషయములో మీ అభిప్రాయాలను తెలుసుకున్నాను. శ్రీ సంజీవరెడ్డితో యీ విషయమై చర్చిస్తాను. మీఇద్దరి మధ్య భేదమగుపించకుంటే వెంటనే జాబితాను ప్రకటిస్తాను. భేదమగుపించిన మిమ్ము రప్పించుకొని మీముందే జాబితాకుతుది రూపమిస్తాను" అని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ముఖ్యమంత్రికి తెలిపారట.

అభ్యర్థుల జాబితా నామినేషన్ తేదీకి ముందే ప్రకటించబడవచ్చని ముఖ్యమంత్రి ఆశాభావము ప్రకటించారు.

పశ్చిమ న్యూగినీకై తాత్కాలిక ప్రభుత్వ కార్యాలయాలు

మకాస్సర్‌లో ఏర్పాటు

జకార్తా, జనవరి 10

దక్షిణ సెలబస్ మకాస్సర్‌లో పశ్చిమ న్యూగినీకయి తాత్కాలిక ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పబడినవని నేడిచట ప్రకటించబడింది.

ఇండొనేషియా తమదని తెల్పుచున్న డచ్ అధీనమందలి ప్రాంతములో ఇంతవరకే గవర్నర్ వున్నాడని ప్రెసిడెంట్ సుకర్నో తెలిపారు. అట్టిగవర్నర్‌కు మకాస్సర్ నివ్రాంది తోడ్పడుతుంది.

గత ఆదివారం ప్రెసిడెంట్ పై జరిగిన హత్యా ప్రయత్నంలో గాయపడిన మరో వ్యక్తి మరణించుటతో మృతుల సంఖ్య నాలుగుకు పెరిగింది. ఇంకా వైద్యాలయంలో 27 గురు ఉన్నారు. 10మందిని హత్యాప్రయత్న సందర్భమును పురస్కరించుకొని అరెస్టుచేశారు. హత్యా ప్రయత్నం వల్ల యేమాత్రం కలవరపడక డచ్‌లకు వ్యతిరేక ఉద్యమంలో ధైర్యముగా నిలువాలనిడాక్టరు సుకర్నో దక్షిణ సెలెబెస్‌లో సైనికులకు చెప్పారు.

డచ్‌లపై దాడి జరుపుట కుద్దేశించిన కేంద్రంలోకి సైనికుల చేరవేత సాగుతూనే యుంది. విమోచనోద్యమ సైనికులకు బ్రిగేడియర్ సుహోర్‌టో నాయకత్వం ఉంటుంది.

దేశాభ్యుదయ కాంక్ష ఉంటే కాంగ్రెసును బలపరచువేధర్మం

ఆత్మకూరు నియోజకవర్గం గ్రామాల్లో మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి విపులీకరణ

ఆత్మకూర్, జనవరి 10

కాంగ్రెసు మినహా మరే పక్షమూ దేశస్తులకు మేలు చేకూర్చగల కృషికి పూనుకోగలబలము కలిగి లేదనీ మన రాష్ట్రంలో అన్నిసీట్లకూ కాంగ్రెసు పోటీచేస్తుంటే మిగిలిన పక్షాలు సగం సీట్లకు కూడా తమ అభ్యర్థుల్ని నిలువలేక పోతున్నాయనీ సగము సీట్లకైనా నిలువలేని పార్టీలు దేశప్రగతినేల సాధించగలవనీ రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న మహబూబ్‌నగరం జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గమునుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయుచున్న శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ విజయమునకు తోడ్పడవలసిన అవశ్యకతను ప్రబోధిస్తూ లాల్‌కోట, వడ్డెమాను, చింతకుంట, ఆత్మకూరు, అమరచింత గ్రామములో జరిగిన బహిరంగ సభలలో ఉపన్యసించారు.

మహబూబ్‌నగరం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కె.కె. రెడ్డి, శాసన మండలి సభ్యులు శ్రీ ప్రతాపరెడ్డి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతిజయలక్ష్మీదేవమ్మ పలువురు స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీరంగారెడ్డితో కూడా పర్యటనలో పాల్గొన్నారు. అన్ని గ్రామములందు ప్రజలు ఎదురేగి మేళతాళములతో స్వాగతమిచ్చారు.

లాల్‌కోటలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ మంత్రి శ్రీరంగారెడ్డి "దేశాభ్యుదయమును కాంక్షించే ప్రతి ఒక్కరూ, స్వాతంత్ర్యసముపార్జనకు కృషి గావించుటేగాక, దేశపునర్నిర్మాణ కార్యక్రమమును గత పది సంవత్సరములపైబడి అత్యంతాదర్శప్రాయంగా సాగిస్తున్న కాంగ్రెసును బలపరచుట విధ్యుక్తధర్మంగాపాటించవలెనన్నారు. నేటికీ అనేక సమస్యలు, పరిష్కరించబడవలసినవి ఉన్నమాటేనైనప్పటికీ సాధించిన విజయము స్వాతంత్ర్యం బడసి, దేశపునర్నిర్మాణ కార్యక్రమములో ముందుకు సాగిన అనేక దేశములతో పోల్చిచూచిన భారతదేశములోని ప్రగతిపట్ల పలువురు విదేశీయ ప్రముఖులు సైతము తమ ఆశ్చర్యమును ప్రకటించిన విషయము తెలిపారు. మంత్రి శ్రీ పి. రంగారెడ్డి వడ్డెమాను గ్రామబహిరంగ సభలో కూడా ప్రసంగించారు.

చింతకుంటగ్రామములో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనములకు తొలుత శ్రీ రంగారెడ్డి శంకుస్థాపన గావించి అనంతరము ఎన్నికలసభలో ఉపన్యసించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు తిరిగి కాంగ్రెస్ పరిపాలనను ప్రజలు ఆకాంక్షించుచున్నారనునది సుస్పష్టమైనదనీ, రాష్ట్ర ఎన్నికలలో పాల్గొనుచున్న వివిధ పార్టీల స్వరూపమును చూచినచో ఒక్క కాంగ్రెసు మినహా సగము స్థానములకు సైతము పోటీచేయ తలపెట్టని మరే పార్టీ యైననూ, ప్రభుత్వమునకు వచ్చుట దుస్సాధ్యమని శ్రీ పిడతల రంగారెడ్డి తెలిపారు.

ఆత్మకూరు పట్టణమందు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ రెడ్డి పాల్గొన్నారు.

అనంతరము అమరచింతలో జరిగిన బహిరంగసభలో జాతీయ, అంతర్జాతీయ విషయములు విశదీకరించి ప్రజాస్వామిక సుస్థిరపరిపాలన కావాలంటే, సత్వరదేశాభ్యుదయముకొరకు త్యాగము, అనుభవం, కార్యదీక్షతో పరిపాలన సాగించుచున్న కాంగ్రెసు పార్టీని బలపరచుమని ప్రజలను ఉద్బోధించారు.

కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ, శ్రీ ప్రతాపరెడ్డి, శ్రీ కె. కె. రెడ్డిగారలు కూడా అన్ని సభలలో ఉపన్యసించారు.

నేరడలో కాంగ్రెసుఎన్నికలసభ

నేరడ, జనవరి 10

నేరడ గ్రామములో శ్రీ రావూరి వీరయ్య అధ్యక్షతను 7వ తేదీన కాంగ్రెసు ఎన్నికలసభ జరిగింది. చుట్టుప్రక్కలనుండి ప్రజలు సుమారు 1200 మంది వచ్చారు. శ్రీ నల్లపు పిచ్చయ్య నెహ్రూ ప్రభుత్వమును బలపరచుటయంటే కాంగ్రెసును గెలిపించుటే నన్నారు. కమ్యూనిస్టులు సిద్ధాంత భేదాలను గుర్తించక అవకాశవాదులను వెంటబెట్టుకొని కాంగ్రెసు వ్యతిరేకముగా ప్రజలను గ్రుడ్డిగా తప్పుత్రోవ పట్టించుట ద్రోహమన్నారు. తదుపరి శ్రీ రామారావు (టి.సి. సెక్రటరీ) మాట్లాడుతూ కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ మాకల రాంచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. శ్రీ కేశవరావు దళంచే బుర్రకథ చెప్పబడినది.

.....

హైదరాబాదుజిల్లాలో కొత్త రోడ్లు

హైదరాబాదు, జనవరి 10

హైదరాబాదుజిల్లా పరిషత్తు, గత డిసెంబరులో 114 మైళ్ళ నిడివి గల రోడ్లు నిర్మించటానికి మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి సుమారు రూ. 11,20,000 ఖర్చు అవుతుంది. వర్తమానసంవత్సరపు గ్రాంటు నుంచి యీ మంజూరీ లభించింది.

1962-63 వ సంవత్సరపు బడ్జెటు అంచనాలనూ, 1961-62 తాలూకు సవరించిన అంచనాలను అయిదవ స్థాయీసంఘము సమావేశంలోనూ, పరిషత్తు సర్వసభ్య సమావేశంలోనూ ఆమోదించారు. పరిషత్తు ఆదాయ వ్యయాలు యీవిధముగా ఉన్నాయి: పూర్తి ఆదాయము రు. 68,26,897 లు; మొత్తము ఖర్చు (అంచనా) రు. 60,62,925 లు; మిగులు రు. 7,63,472 లు.

ప్రభుత్వము ఆదేశించిన ప్రకారం డిసెంబరు 21వ తేదీన జరిగిన పరిషత్తు సర్వసభ్య సమావేశములో సాంఘిక సంక్షేమము; శిశు, మహిళా సంక్షేమము కొరకు రెండు స్థాయీ సంఘాలను ఏర్పాటుచేశారు.

గోవాలోఉద్యోగులంతా ప్రమాణంస్వీకరించాలని నిబంధన

పాంజిం, జనవరి 10

గోవాలోనిప్రభుత్వోద్యోగులంతా భారతాధ్యక్షునికి, రాజ్యాంగానికి విధేయులయిఉంటామని ప్రమాణము మీద సంతకము పెట్టాలనీ ఇవ్వబడిన వ్యవధిలోగా అలాప్రమాణముచేయని వారిని తక్షణమే బర్తరఫ్ చేస్తారనీ హెచ్చరించబడింది.

ఈ హెచ్చరిక గోవా ప్రభుత్వోద్యోగులకు వారి వారి శాఖాధిపతుల ద్వారా అందచేయబడింది. మొత్తము గోవాలో 5 వేల మంది ప్రభుత్వోద్యోగులున్నారు. వీరిలో చీఫ్ జస్టిస్ ఇన్మేల్ గ్రామియస్, అటార్నీ జనరల్ జోస్ త్వాడ్రోస్, జడ్జి అల్వారోడియాస్‌లు కూడా ఉన్నారు.

నిన్న మిలిటరీ గవర్నర్ ఒక బహిరంగ సభలో ప్రభుత్వోద్యోగులంతా వారేజాతి వారయినా ప్రమాణము మీదసంతకాలుంచాలని తెలియజేశారు

గోవాలో నివసిస్తున్న దచ్చివారు క్షేమంగా ఉంటున్నప్పేనని బొంబాయిలోని నెదర్లాండ్స్ కాన్సుల్ జనరల్ కె. వాండర్‌గాగ్ నేడు ప్రకటించాడు. అతడు దచ్చిపౌరుల యోగక్షేమాల పరిశీలనకయి పాంజిం వచ్చాడు.

నాస్తికతకు చోటులేనిదేశం

ముఖ్యమంత్రి అభిభాషణ

హైదరాబాద్, జనవరి 10

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధికై 12 లక్షలు వసూలు కావలసి ఉండగా ఇప్పటికే 10 లక్షలు సమకూరిన స్థితినిబట్టి ఈదేశంలో నాస్తికత్వానికి ఏమాత్రంస్థానం లేదని స్పష్టమౌతున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడన్నారు.

"ఆంధ్రపత్రిక" సేకరించిన లక్ష రూపాయల శ్రీశైల జీర్ణోద్ధరణనిధికి చెందిన చెక్కును నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక సంపాదకుడు శ్రీ శివలెంక రాధాకృష్ణ నుండి స్వీకరించారు. సమావేశానికి శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ఎం. హనుమంతరావు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీశైలక్షేత్రం ఉద్ధరణపట్ల ఆంధ్రపత్రిక చూపిన శ్రద్ధకు ధన్యవాదాలర్పిస్తూ పూర్తిగా నిధిసేకరింపబడే వరకూ కూడా విరామాలు సేకరణ ఉద్యమం సాగించాల్సిందిగా పత్రికను కోరారు.

ఎడిషనల్ మెంట్ల కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య స్వాగతోపన్యాసమిచ్చారు. ఆంధ్రపత్రిక హైదరాబాద్ విలేఖరి శ్రీ పి.వి.ఆర్. శర్మ సందేశాలు చదివారు. ఎండోమెంట్ల డైరెక్టరు రాజాత్ర్యంబకలాల్, శ్రీ వి. రామానుజస్వామి, శ్రీ ఎ.రామవాధశాస్త్రి కూడా ప్రసంగించారు.

.....

దొంగ బంగారం వ్యాపారం

స్త్రీకి 92వేల జుర్మానా

బొంబాయి, జనవరి 10

సముద్ర కస్టమ్స్ చట్టము, విదేశీ మారక నిబంధనలను ఉల్లంఘించి నందుకు ఒకస్త్రీకి రు. 92,000 జుర్మానా విధిస్తూ బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ తీర్పునిచ్చారు.

శ్రీమతి సుందరి దౌరోమల్ కిత్తంతని అను నామె గత సంవత్సరం ఆగస్టు 2 న రు. 92,000 విలువగల బంగారును దొంగతనముగా చేరవేయుచున్నందున శాంతాక్రజ్ విమానాశ్రయములో పోలీసు అరెస్టు చేసింది. బ్రిటిష్ పాస్‌పోర్టుగల కిత్తంతని లీరుట్ నుండి బొంబాయికి రాగానే అరెస్టు చేసి యుండిరి.

కాంగ్రెసు, కమ్యూనిస్టులమధ్య కొట్లాట

సంగారెడ్డి సమీప గ్రామంలో పలువురికి గాయాలు

(మా. వి.)

సంగారెడ్డి, జన 10

సంగారెడ్డి తాలూకా సూర్యాపేట గ్రామములో కాంగ్రెసువారు కమ్యూనిస్టులమధ్య కొట్లాట జరిగింది. అందులో కాంగ్రెసువారు అధికంగా గాయపడ్డట్టు వారిని దవాఖానాలో చేర్పించినట్లు తెలియవచ్చింది. ఎవరికీ ప్రాణాపాయం లేదు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

అగ్ని ప్రమాదము

సంగారెడ్డిలో శ్రీ పిచ్చకుంట్ల యెల్లయ్య అను వాతనిగుడిసె తగులబడిపోయింది. ఆసమయాన ఇంటివారు ఎవరూ లేరు. గ్రామస్తులు ప్రయాసపడి డబ్బు, ధాన్యమున్న చోటల్లా వెతికి చల్లార్చి వీలయినంత మట్టుకుధాన్యమును,డబ్బును కాపాడారు. నష్టము సుమారు 20 వేలు ఉండగలదన అంచనా వేయబడుతున్నది.

పాఠశాలలో చోరీ

సంగారెడ్డి సమీపములోని ఇస్మాయిల్‌ఖాన్ పేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈనెల 3వ తేదీన రాత్రి దొంగతనం జరిగింది. డబ్బు నష్టం కాలేదుకాని చిన్న గడియారములు, ఇతర సామానులు చోరీ చేయబడినట్లు తెలియుచున్నది.

వ్యవసాయ కూలీ కుటుంబాల తగ్గుదల

ఆంధ్రప్రదేశ్‌లో పరిశీలన పిమ్మట విచారణ సంఘ నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 10

ఆంధ్ర ప్రదేశ్‌లోని వ్యవసాయ కూలీల కుటుంబాల సంఖ్య 1950-51లో 2.8 మిలియన్లు కాగా 1956-57 లో నూటికి 25 వంతులు తగ్గి 2.1 మిలియన్లు అయింది.

భూములులేని వ్యవసాయ కూలీ కుటుంబాల సంఖ్య 1956-57 లో మొత్తము సంఖ్యలో 65.74 శాతము పెరిగింది. 1950-51లో అది 52.71 శాతము పెరిగింది. ద్వితీయ వ్యవసాయ కూలీల విచారణ సంఘము తాలూకు అఖిలభారత నివేదికలోని రెండవ సంపుటం (ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన)లో 1956-57లో మొత్తంవ్యవసాయ కూలీల కుటుంబాలలో 17.06 శాతం అనుబంధ కుటుంబాలు మిగిలినవి రోజువారీ కూలీ కుటుంబాలు. 1950-51లో ఈరెండు రకాల కూలీల నిష్పత్తి 12.5: 87.5గా ఉన్నది.

వ్యవసాయ కూలీ కుటుంబాలలో ఒక్కొక్క కుటుంబంలోని సభ్యుల సంఖ్య 1956-57లో 4.08. 1950-51 లో 4.30. ఒక్కొక్క కుటుంబంలో వేతనమార్జించేవారి సంఖ్య సగటున 1956-56లో 2.24 కాగా 1950-51లో 2.20.

వ్యవసాయ కూలీల ద్వితీయ విచారణసంఘంఅఖిలభారత నివేదిక 1960 డిసెంబరులో ప్రచురించబడింది. ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన ద్వితీయ సంపుటం ఇప్పుడు విడుదలైనది. ఈ విచారణ ఆంధ్రప్రదేశ్‌లో నమూనా క్రింద తీసుకున్న 295 గ్రామాలలో పన్నెండు నెలల గడువులో జరిగింది. వివరాలు 2778 వ్యవసాయకూలీల కుటుంబాల నుంచి సేకరించబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ వయోజన కూలీలు 1950-51 లో సగటున 288 రోజులు. 1956-57 లో సగటున 280 రోజులు పనిచేశారు 1950-51లో 76 రోజులు వారు సొంతపనులు చేసుకున్నారు. అదేవిధంగా 1956-57లో 42 రోజులవ్యంతపనులుచేసుకున్నారు.

"రోజువారీ వయోజన పురుష కూలీలు 1956-57 లో 126 రోజుల పాటు 1950-51లో 132 రోజులపాటు పనిలేకుండా వున్నారు.

రోజువారీ మగ కూలీల సగటు దైనిక వేతనం రేటు 1950-51 లో 0-67 న. పైసలనుంచి 1956-57 లో 0-87 న. పైసలకు తగ్గింది స్త్రీకూలీల సగటు దైనిక వేతనం రేటు 1950-51 లో 0-68 న. పైసలనుంచి 1956-57 లో 0-55 న. పైసలకు తగ్గింది.

1950-51 లో వస్తు రూపములో చెల్లింపులను చిల్లర ధరలను బట్టి నిర్ణయించగా, 1956-57 లో టోకుధరలను బట్టి నిర్ణయించారు.

వ్యవసాయ కూలీ కుటుంబాల సగటు సాలుసరి ఆదాయము 1950-51 లో రు-381లు అయితే 1956-57 లో రు-426 లు.

1956-57లో వ్యవసాయ కూలీవల్ల తదితర ఆదిర్దిష్ట పనులవల్ల వ్యవసాయ కూలీ కుటుంబాల ఆదాయము పెరిగింది- భూసేద్యమువల్ల, వ్యవసాయేతర పనులవల్ల వచ్చిన ఆదాయము 1950-51 లో కన్న 1956-57 లో తక్కువ.

వ్యవసాయ కూలీ కుటుంబాల సగటు సాలుసరి ఖర్చు 1950-51 లో

(వివరి పేజి చూడుడు)

జనవరి 13 వ తేదీ శనివారం
మధ్యాహ్నం 2-30 గంటలకు

మ్యాటినీతో ఒకేపర్యాయం బ్రహ్మాండమైన విడుదల

"ఓస్కార్" ప్రపంచ చలనచిత్రోత్సవాలకు ఎన్నిక చేయబడిన ఏకైక భారతీయ చలన చిత్రం

రాజ్‌కమల్ చిత్ర

రాజ్‌కమల్ కళామందిర్ సమర్పించు మహోజ్వలమైన పంచరంగుల చిత్రం.

కాళిదాస్ విరచితమైన చిరస్మరణీయమైన కళాఖండం.

త్రివేణి

దర్శకత్వం: వి. శాంతారాం

భారతీయ కళాస్వృతిని చలన చిత్రాలలో ప్రదర్శించుటలో దిట్ట

సంగీతం: మరపురాని మధురమైన సంగీతం వినిపించుటలో మేటి

నటీనటవర్గం: సంధ్య, వి. శాంతారాం, రాజశ్రీ శాంతారాం.

బసంత్- హైదరాబాద్. ఫోన్: 84472. ప్లాజా- సికింద్రాబాద్ ఫోన్: 78665

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్రత్యేక మార్నింగ్ షో బసంత్ లో జనవరి 14 వ తేదీ ఉదయం 10-30 గంటలకు.

ఉన్నత తరగతులకు అడ్వాన్స్ బుకింగ్ ఉదయం 11-00 గంటల నుంచి 1-00 గంట వరకు మరియు ఆటల సమయాలలోను గలదు.

17 కేంద్ర గిడ్డంగుల ఏర్పాటు

వచ్చే సంవత్సరంలో

న్యూఢిల్లీ, జన 10

వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర గిడ్డంగి సంస్థ 17 గిడ్డంగులను ప్రారంభించనున్నది ఈ సంస్థల క్రింద దేశం అంతటా ప్రస్తుతానికి మొత్తం 50 గిడ్డంగులున్నాయి. వీటిలో పది గిడ్డంగులు ప్రస్తుత సంవత్సరంలో ప్రారంభించినవి. వచ్చే మూడు నెలలలో మరో పదిగిడ్డంగులు ప్రారంభించబడతాయని ఆశిస్తున్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలములో యీకేంద్రసంస్థ 85 సాధారణ గిడ్డంగులు నెలకొల్పవలసి ఉన్నది. కార్యకలాపాలు వేగంగా అధికం కావడం ఫలితంగా యీ లక్ష్యాన్ని ప్రణాళిక యొక్క మొదటి రెండు సంవత్సరాలలో అధిగమించడం జరగవచ్చు. పెద్ద కేంద్రాలలో నెలకొల్పబడిన కేంద్ర గిడ్డంగులు కాక 14 రాష్ట్ర గిడ్డింగిసంస్థలు దేశంలో ఇతర కేంద్రాలలో 300లకు పైచిలుకు గిడ్డంగులను ఏర్పాటు చేశాయి.

రైల్వేలకు సహాయపడుట
మీ క్లెయిముల నివారణకు
సహాయపడుటే!

సాధారణ వ్యాపారపు వస్తువులు మరియు వివిధ రకముల వస్తువులుగల అనేక ప్యాకెట్లు క్లెయిము చేయకుండా మరియు రైల్వేలకు సంబంధించకుండా తరుచుగా మా వద్ద పడివుండుట సంభవించుచున్నది. దీనికికారణము అర్థరహితముగాను, తప్పుగాను అడ్రసుల గుర్తించుటే. కావున దిగువ నుదాహరించిన ప్రకారం అనుసరించి జాతికి మరియు వ్యాపారమునకు "నష్టములు" సంభవించకుండా వుండుటకు రైల్వేలకు సహాయపడవలెనని కోరబడినది.

విలైన ప్రదేశము పంపించువారు లేక/ తీసుకొనే వారి పేరు మరియు పూర్తి అడ్రసు గుర్తించుచు ప్యాకేజీల లోపలి భాగమున ప్యాకింగ్ స్లిప్‌ను ఉంచవలెను.

పూర్తి పెద్దక్షరములలో చేరవలసిన స్టేషన్ పేరు పరిగామ అర్థమయ్యే విధముగాను ప్యాకేజీలపైన వ్రాయవలెను.

ప్యాకేజీలపైనగల పాత మార్కులు తుడిచి వేయవలెను.

ప్యాకేజీలు తడిసి చెడిపోకుండా వుండుటకు పీస్‌గుడ్స్ జేల్స్ లోపలి ప్యాకింగ్ గట్టిపాటర్ ప్రూఫ్ లేక కనీసపుగేజ్ "30" అల్కధేన్ ఫిలిమ్‌తో తగినంత గట్టిగా ప్యాక్ చేయుట.

క్లెయిముల నివారణకు మరియు వ్యాపారమునకు జాతికి నష్టము కలుగకుండా రైల్వేలకు సహాయపడండి.

సెంట్రల్ మరియు వెస్టర్న్ రైల్వేలు

ప్రకటన

సర్వజనులకు తెలియచేయునది యేమనగా శంకర్ షేరీ హోటల్ వెనుక ఉస్మాన్ పాయిలోగల 15-5-116 నెంబర్ యిల్లు గౌరోజి అర్జున్‌గారి భార్య కాలమణి యున్ను, వెంకట నారాయణగారి భార్య రుక్మమ్మ యిద్దరము కలసి పై నెంబర్‌గల యిల్లు కొనియున్నాము. ఆ యిల్లు ఇప్పటి వరకు పంపకము కాలేదు గనుక ఆ యింటిపైని యెవ్వరునుఅప్పులు యిచ్చుటగాని ఖరీదుకు కొనుటగాని నాఅనుమతిలేనిది చెల్లనేరదు. యింతకుముందు యెవ్వరయిన అప్పులు యిచ్చినయెడల దానికి కూడ యిచ్చినవారే నష్టపడవలయును, నేను బాధ్యులనుకాను.

ఇట్లు
గౌరోజి బాలమణి
నెం. 12-1-1115, పాతమల్లేపల్లి
హైద్రాబాద్ (ఆం.ప్ర)

గొప్పవేలం అమ్మకం

ప్రముఖ వ్యాపార కేంద్రమైన ఉస్మాన్ గంజ్‌లో సింగిల్, డబుల్ అంతస్తులు నెం. 490 నుండి 497 మరియు 900 నుండి 902 నెలకు రు. 457/- కిరాయ వచ్చునట్టి వాటిని 19-1-1962 శుక్రవారం సా॥ 8-00 గం. వేలం వేయబడును.

నెలకు రు. 457/- కిరాయ వచ్చునట్టి మర్లీలు, గోదాములను ఎక్కువ పాటదారుపేర వేలంలో అమ్మబడును.

వివరములుగల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్
ఫోన్: 5111 అక్షనీర్స్

ప్లవ సం॥ పుష్య శు॥ షష్ఠి
రా 1-20 పూ శా వ 2-27
రా వ 11-27 మొ: 12-55 వరకు
(శాలివాహనశకము: 21-10-1883)
11-1-1962 గురువారము

"అనఘ ఉత్తర దక్షిణాయనము లమ్మహాత్ములగ్ని యు ధూమంబు నంబు మఱియు వినుము శుక్లంబుఁ గృష్ణంబు ననుటగలుగు సుగతి కగతికి హేతువు లగుటఁజేసి".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

11 జనవరి 1962
గురువారము

జ్ఞానోదయము

—(o)—

పాట్నా కాంగ్రెసు మహాసభలలో ప్రధాని శ్రీజవహర్లాల్ భారత విదేశాంగ విధానాన్ని గురించి మాట్లాడుచు కొద్దిరోజులలోనే అమెరికా, బ్రిటన్ మొదలైన పాశ్చాత్య దేశాలు గోవా చర్యను సరిగా అర్థము చేసుకొనగలవనియు, అనవసరమైన ఆవేశముతో చేయుచున్న అసంగతమైన విమర్శలను మానివేయగలవనియు ఆశించియున్నారు. ప్రధాని శ్రీ జవహర్లాల్ వెలువరించిన యీ అభిప్రాయము సత్యమైనదేయని యిటీవల అమెరికా అధికార వర్గాలనుండి వెలువడుతున్న ప్రకటనలవలన స్పష్టముగా తెలియుచున్నది. భారతదేశము గోవాను పోర్చుగీసు సామ్రాజ్యవాదుల సైనిక నియంతృత్వమునుండి విముక్త పరచుటకు పోలీసు చర్యను తీసుకున్న వెంటనే పాశ్చాత్య రాజ్యాలలో మన దేశముయెడ దురుద్దేశ పూర్వకమైన దుష్ప్రచారము, అర్థరహితమైన విమర్శలు ప్రబలిపోయి పెద్ద గందరగోళము యేర్పడినది. భారత దేశము శాంతియుత విదేశాంగవిధానమును విసర్జించినదనియు, ఐక్యరాజ్యసమితి ఆశయాలకు విఘాతము కలిగించినదనియు తీవ్రమైన వ్యతిరేక ప్రచారము కొనసాగినది. పాశ్చాత్య రాజ్యాల యీ అసమంజస వైఖరిని తమ స్వార్థానికి వినియోగించుకొనుటకు పాకిస్తాన్‌వంటి కొన్ని దేశాలు ప్రయత్నాలుగూడ మొదలుపెట్టినవి. భారతదేశమును ప్రమాదకరమైన శత్రు దేశముగా చిత్రించి ప్రజలను తప్పుదారులకు పట్టించుటకు గూడ పాశ్చాత్య రాజ్యాల పత్రికలు ప్రయత్నించినవి. ఈ దుష్ప్రచారము, విమర్శలు మన దేశానికి అమెరికాతో గల స్నేహ సంబంధాలను చెడగొట్టుటకు మాత్రమే ఉద్దేశించినవి. అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ భద్రతాసమితిలో కావించిన ప్రసంగముగూడ అమెరికా— భారతదేశాల సత్సంబంధాలకు కొంత భంగము కలిగించినది. ఈ విచారకరమైన పరిణామమును అధ్యక్షుడు మిస్టర్ కెన్నెడీ గమనించిన సూచనలు గనుపించుచున్నవి. ఇది సంతోషకరమైన విషయము.

అమెరికా అధ్యక్షుడు మిస్టర్ కెన్నెడీకి అంతర్జాతీయ విషయాలలో సలహాదారుడైన మిస్టర్ హెన్రీ కిస్సింగర్ కొద్ది రోజుల క్రిందట ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు అమెరికాలో గోవా సమస్యను సరిగా అవగాహన చేసుకొనలేదని, అందువలననే అపార్థాలు పొడచూపినవని తెలిపినారు. అంతేకాక పోర్చుగల్‌తో సంప్రదింపులు పెట్టుకొని కూర్చున్నచో భారతదేశమునకు అంతగా ప్రయోజనము ఉండెడిది కాదనిగూడ మిస్టర్ కిస్సింగర్ ఒప్పుకున్నాడు. పోర్చుగల్‌తో సంప్రదింపులకు భారత దేశము పదునాలుగు సంవత్సరాలు ప్రయత్నించినది. పోర్చుగల్ నియంత సాలజార్ భారత దేశముతో గోవాను గురించి చర్చించడానికి యెప్పుడూ సంసిద్ధతను ప్రకటించలేదు. అంతేకాదు, గోవాను వలస ప్రాంతముగా అంగీకరించక పోర్చుగల్ అంతర్భాగముగా సాలజార్ పరిగణించినాడు. ఇదేవిధానము యిప్పటికిని సాలజార్ ప్రభుత్వము అనుసరించుచున్నది. ఐక్యరాజ్యసమితి వలస తత్వానికి వ్యతిరేకముగా చేసిన తీర్మానాలకు సాలజార్ యెంతటి విలువ నిచ్చినాడో జగద్విదితమైన విషయము. అట్టి పరిస్థితులలో సాలజార్‌తో యింకను సంప్రదింపులు జరిపి యుండవలసినదని అమెరికా, బ్రిటన్ తదితర రాజ్యాలు భావించుట మిక్కిలి విచిత్రమైన విషయము. అమెరికా అభ్యర్థన మీద భారత ప్రభుత్వము రెండు మారులు గోవాపై పోలీసు చర్యను వాయిదా వేసిన సత్యమును పాశ్చాత్య విమర్శకులు గమనించుట అవసరము. సంప్రదింపులకు అవకాశమేలేని పరిస్థితులలో భారతదేశము పోలీసు చర్యను గైకొన్నది. అంగోలాలో జరిగినటువంటి హత్యాకాండను, మారణహోమాన్ని గోవాలో జరుగకుండునట్లు నివారించుటకు తప్పనిసరిగా కొద్ది సైనిక బలమును ఉపయోగించవలసివచ్చినది. ఇందువలన మన శాంతియుత విధానాలకుగాని, మన అహింసా సూత్రాలకుగాని యెంత మాత్రము విఘాతము గలుగలేదు. ఈ సత్యమును యిప్పుడిప్పుడే అమెరికా అధికార వర్గాలు గమనించుట జరుగుచున్నది.

అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి మిస్టర్ డీన్‌రస్క్ గోవా సమస్య ప్రత్యేకమైన లక్షణాలను గలిగినట్టిదనియు, భారత ప్రభుత్వం గోవామీద తీసుకున్న చర్య వలన అమెరికా భారత దేశమునకు చేయుచున్న ఆర్థిక సహాయములో యెట్టి మార్పును కలుగబోదని ప్రకటించియున్నాడు. గోవా సమస్యను గోరంతలు కొండంతలు చేసి చిత్రించినవారి దురుద్దేశ్యాలకు లోనుగాక అమెరికా అధ్యక్షుడు మిస్టర్ కెన్నెడీ భారత దేశముతో స్నేహ సంబంధాలను పటిష్ఠము చేయు అభిప్రాయమును గలిగియుండుట మిక్కిలి అభినందనీయమైన విషయము. పాశ్చాత్య దేశాలలో భారత దేశమును విమర్శించుచున్న యితరులకుగూడ త్వరలోనే జ్ఞానోదయము గలుగగలదని ఆశించుచున్నాము.

గిల్గిట్ ప్రాంతంలో నాల్గువేల చదరపు మైళ్ళ భాగం

చైనా కోరుతున్నటుల తమకు తెలియదని పాక్ వర్గాల ప్రకటన

కరాచీ, జన 10

పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగములోని గిల్గిట్ ప్రాంతములో దాదాపు నాలుగువేల చదరపు మైళ్ళ భూభాగాన్ని చైనా తనకు చెందాలని అంటున్నటుల తమకేమీ తెలియరాలేదని నేడు పాక్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

భారతపత్రికలలో చైనా యొక్క ఈశాన్యయిము గూర్చి ప్రచారమయిన వార్తపై పాక్ వర్గాలు ఆశ్చర్యాన్ని ప్రకటించాయి. చైనా-పాకిస్థాన్ సంబంధాల చెడగొట్టే ఉద్దేశంతోనే యిట్టి వార్తల ప్రచారంచేయడం జరుగుతున్నదని పాక్ పత్రికలు ఆరోపించినవి.

పెకింగ్ రేడియో ప్రకటన

గాంగ్‌టక్, జన 10: కాశ్మీర్‌కు వాయవ్యంలోగల గిల్గిట్ ప్రాంతంలోని నాలుగువేల చదరపుమైళ్ళ భూభాగాన్ని పాకిస్థాన్ తమకు ఇచ్చివేయాలని పెకింగ్ రేడియో ప్రకటించింది. ప్రస్తుతం పాకిస్థాన్ ఆక్రమణ క్రిందగల ఈ భూభాగం ప్రజాచైనాకు చెందినదని ఈ రేడియో పేర్కొన్నది.

.....

సూర్యనారాయణమ్మ హత్య కేసు

మేజిస్ట్రేట్‌ను విచారించుటకు కేసు ఈనెల 12 కు వాయిదా

హైద్రాబాదు, జన 10

విజయనగరాలనీ హత్యకేసు విచారణ నిన్న 7 వ నగర మేజిస్ట్రేట్ కోర్టులో జరిగింది. ముద్దాయి టి. చన్నయ్య తనతరపున వాదించడానికి డిఫెన్స్‌న్యాయవాదిని ఏర్పాటుచేసుకోదలచలేదనికోర్టులో తెలియజేశాడు

చన్నయ్య స్టేట్‌మెంట్‌ను సెక్షన్ 164 సి.పి.సి క్రింద దాఖల్ చేసుకున్న 4 వ నగరమేజిస్ట్రేట్ శ్రీ డి. వెంకటేశ్వరరావును విచారించుటకు అనుమతి కోరుతూ కేసు ప్రాసిక్యూషన్ వారు దరఖాస్తు దాఖల్ చేశారు.

4 వ నగర మేజిస్ట్రేటుకు ప్రధాన నగర మేజిస్ట్రేట్ ద్వారా సమనుజారీ చేయాలని 7 వ మేజిస్ట్రేట్ ఉత్తర్వు లిస్తూ కేసును ఈనెల 12కు వాయిదా వేశారు.

.....

సమితి కార్యదర్శికి బ్రిటన్ ఆహ్వానం

కటాంగా-రొడీషియా సరిహద్దు పర్యవేక్షణ గూర్చి నిరాకరణ

న్యూయార్కు, జన 10

కటాంగా-రొడేషియా సరిహద్దును పర్యవేక్షించడానికి సమితి పర్యవేక్షకుల నియోగించాలన్న ప్రతిపాదనపై సర్ రాయ్ వెలెన్‌స్కీతో సంప్రదించుటకు సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్ రొడేషియాకు వెళ్ళాలని బ్రిటన్ అందజేసిన ఆహ్వానం తిరస్కరింపబడింది.

తొలుత సమితి కాంగో సలహాకమిటీ దాదాపు మూడుగంటల సేపు ఈ ఆహ్వానాన్ని గూర్చి చర్చించింది.

జిల్లాపరిషత్తు ఉపాధ్యాయ సంఘ సభ

జనగామలో

(మా ప్ర.వి)

వరంగల్, జన 10

వరంగల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశం గత ఆదివారం జనగామలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సంయుక్త అధ్యక్షులైన శ్రీ జి. ముత్తారెడ్డి అధ్యక్షతలో జరిగినది. ఈసమావేశంలో వెంటనే తెలంగాణ వేతనపు స్కేళ్ళను మరియు అరియర్స్‌ను విడుదలచేయాలనితీర్మానించబడింది.

వేతన నిర్ణయమును మార్చి తెలంగాణ పేస్కేళ్ల ప్రకారం ఫార్ములా ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

వచ్చే వేసవికాలంలో విద్యా విషయక పర్యటనకుగాను కౌన్సిలు 150 మంది ఉపాధ్యాయులను పంపుటకు తీర్మానించినది.

జిల్లాపరిషత్తుచే ప్రతి సంవత్సరము శాఖాపరిక ఉపాధ్యాయుల నియామకాన్ని శాశ్వతంగా చేయాలని కోరుతూ తీర్మానించబడింది.

నూతన సంవత్సరమునకు ఈక్రింది వారితో కూడిన నూతన కార్యవర్గం ఎన్నికయింది:

అధ్యక్షులు శ్రీ వి. సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు బి. వీరయ్య మరియు బి.యస్.యన్.శాస్త్రి, ప్రధాన కార్యదర్శి శ్రీ జి రాధాకృష్ణ, సంయుక్తకార్యదర్శులు శ్రీయుతులు వి. రామిరెడ్డి మరియు డి. వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీ జనార్దన్ రెడ్డి.

ప్రాంతీయ అరణ్య పరిశోధన కేంద్రాలు

నాగ్పూర్, జబ్బల్‌పూర్, గౌహతిలలో యేర్పాటుచేయు ఉద్దేశం

న్యూఢిల్లీ, జన 10

డెహరాడూన్ అరణ్య పరిశోధక సంస్థ చేయుచున్న పనిని విస్తృతము చేయనుద్దేశంతోవర్తమాన ప్రణాళికా కాలంలో నాగ్పూర్, జబ్బల్‌పూర్, గౌహతిలలోమూడుప్రాంతీయఅరణ్య పరిశోధన కేంద్రాల నేర్పాటు చేయుటకు తలపెట్టబడింది.

డెహరాడూన్ సంస్థ "కోర్టు" నకు నేడు ప్రారంభోత్సవం జరుపుతూ కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ పైవిషయాన్ని ప్రకటించారు.

డెహరాడూన్ సంస్థ మరియు కళాశాలల విధానాలను రూపొందించుటకు ఆహార, వ్యవసాయ మంత్రి అధ్యక్షతన ఉన్నతాధికారులుగల "కోర్టు" యేర్పాటు చేయబడింది. ఒక అధికార వర్గము నిత్యవ్యవహారాలను చూస్తుంది.

డెహరాడూన్ సంస్థకు అంతర్జాతీయ ఖ్యాతివుందని, విదేశీ విద్యార్థులందరో యిచటశిక్షణ పొందుచున్నారని, "కోర్టు" యేర్పాటైనందున ముందు యిది యింకా ఖ్యాతివహిస్తుందని మంత్రి చెప్పారు.

మనఅడవులను సక్రమంగావినియోగించుకుంటూ విదేశీమారకద్రవ్యాన్ని పొదుపుచేయాలని మంత్రి యీ సంస్థ ద్వారా సలహా యిచ్చారు.

...—

మెదక్ జిల్లా పరిషత్ బడ్జెట్ ఆమోదం

మెదక్, జనవరి 10

ఈనెల 4 వ తేదీన పోచారము గ్రామంలో శ్రీ ఎమ్. నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన మెదక్ జిల్లా పరిషత్ సమావేశంలో 1962-63 సంవత్సరపు పరిషత్ బడ్జెటు ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి.

జిల్లాకలెక్టర్ శ్రీ టి.ఎన్.కపూర్ వివిధ డిపార్టుమెంటు అధికారులు మరియు పరిషత్తుయొక్క 40 మంది సభ్యులు ఈ సమావేశంలో పాల్గొనిరి.

రోడ్లు వేయుటకు 9 లక్షల రూపాయలు పరిషత్తుచే ప్రత్యేకించబడినవి.

నాల్గవ స్థాయీ సంఘ సభ్యునిగా శ్రీ జగపతిరావ్ ఎన్నుకోబడినాడు.

(ఎ. ఎన్. ఎస్.)

.....

తూర్పు నేపాల్‌లో ప్రశాంత పరిస్థితులు

కొన్నిస్థలాలలో కర్ఫ్యూవిధింపు

డార్జిలింగ్, జనవరి 10

ఈమధ్య తూర్పు నేపాల్‌లో రైతులు కొన్నిస్థలాలలో తిరుగుబాటు చేసినందున అక్కడ నేపాల్ ప్రభుత్వం 24 గంటల కర్ఫ్యూ విధించింది. కర్ఫ్యూవిధించిన ప్రదేశాలలో ఇలాంగూడా ఉన్నది ఈకల్లోలిత ప్రదేశాలలో సైన్యం ఉంచబడినదని ఇప్పుడు పరిస్థితులు ప్రశాంతముగా ఉన్నాయని తెలుస్తున్నది.

డార్జిలింగ్- నేపాల్ సరిహద్దులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము గూడా రక్షణ కట్టుబాట్లు పెంచింది.

ఉర్దూ రచనల పోటీలు

రచయితలకు సూచనలు

హైద్రాబాద్, జనవరి 9

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈమధ్య ఒకకమిటీని నియమించి గత సంవత్సరము ప్రచురించబడిన మంచి ఉర్దూ పుస్తకములకు 500 రూ. విలువగల బహుమతులను ఇచ్చుటకు నిశ్చయించినది. ఉర్దూ మజ్లిస్ అధ్యక్షుడు శ్రీ జానకీప్రసాదు ఈకమిటీకి కార్యదర్శి పోటీలో పాల్గొనదలచిన రచయితలు ప్రచురించిన మూడు కాపీలను కార్యదర్శి పేరిట ఇండియన్ కౌన్సిల్ రెన్స్ ఆఫ్ సోషల్ వర్క్, లక్డీకాపూల్ కుజనవరి మాసాంతంవరకు పంపించవలెను.

బహుమతులు పొందిన వారి పేర్లు కమిటీ ప్రకటించవచ్చును. లేదా ప్రకటించకపోవచ్చును. బహుమతికి తగిన పుస్తకములు రాకున్న బహుమతి ద్రవ్యమును తగ్గించవచ్చును.

(ఎ. ఎన్. ఎస్)

...—

కార్మిక సంఘం నమోదు

హైద్రాబాదు, జనవరి 10

నల్గొండజిల్లా వ.వ.శాఖ(ఐ ఆర్.) పనివారల సంఘాన్ని కార్మికసంఘాల చట్టంక్రింద నమోదుచేశారు. శ్రీయుతులు ధర్మభిక్షం, ఎం.ఎల్.ఏ. అబ్దుల్ ఖాదర్ గారలు యీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

రాష్ట్రశాసనసభకే ముఖ్యమంత్రి (శ్రీ) సంజీవయ్య పోటీ

ఎన్నికల అనంతరం తిరిగి పార్టీనాయకత్వానికి పోటీ చేస్తానని ప్రకటన

హైద్రాబాదు, జనవరి 10

వచ్చే యెన్నికల్లో రాష్ట్ర శాసన సభకు, యెన్నికల అనంతరం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటీ చేస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పాట్నా ఎ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొని నేడేనగరానికి తిరిగివచ్చారు

అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వాన్ని స్వీకరించుటకు తిరిగి రాష్ట్రరాజకీయాల్లో ప్రవేశించనున్నారనిపత్రికలలో వెలువడిన వార్తలను గూర్చి మాట్లాడుతు శ్రీ సంజీవయ్య శ్రీ సంజీవరెడ్డి శాసన సభా స్థానానికై కాంగ్రెస్ టికెట్ నకభ్యర్థిగా చేలేదని, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి ఎవరయినా పోటీచేయవచ్చు గనుక ఎన్నికల్లోను, ఆ తర్వాత నాయకత్వానికి తాను పోటీ చేస్తానని చెప్పారు.

తాను శాసన సభకు మారుగా పార్లమెంటుకు పోటీ చేయాలని యెవరూసూచించలేదని ముఖ్యమంత్రి తెలిపారు.

రానున్న యెన్నికల్లోగతయెన్నికల కన్నా కాంగ్రెస్‌కు తక్కువ స్థానాలే లభిస్తాయని కాంగ్రెస్ అధ్యక్షుడు వెలిబుచ్చిన అభిప్రాయంతో తానేకీభవించుట లేదని, గతంకన్నా యీ పర్యాయం కాంగ్రెస్ అధికస్థానాలను గెలుచుకుంటుందనే నమ్మకముందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

...—

పశ్చిమ ఇరియన్ సమస్య తీవ్రత

పశ్చిమ రాజ్యాలే బాధ్యత వహించాలని ఇండోనీషియా

ప్రతినిధివర్గ ప్రకటన

న్యూయార్కు, జనవరి 10

గతనవంబర్ లో పశ్చిమఇరియన్‌ను గూర్చి సమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశం ప్రతిపాదించిన తీర్మానాన్ని పశ్చిమ రాజ్యాలు వ్యతిరేకించిన ఫలితమే ఆ ప్రాంతంలో ఇప్పటి వివరీత పరిస్థితికి కారణమని ఇక్కడి ఇండోనీషియా ప్రతినిధివర్గం ఒక ప్రకటనలో తెలియచేసింది.

పశ్చిమ ఇరియన్‌పై ఆ నాడు భారతదేశం సమితిలో ప్రతిపాదించిన తీర్మానానికి నెదర్లాండ్సు, యునైటెడు కింగ్‌డమ్, యునైటెడుస్టేట్సు, ఫ్రాన్సు మరికొన్ని పాశ్చాత్య రాజ్యాలు వ్యతిరేకించాయి. పశ్చిమ ఇరియన్ సమస్యా పరిష్కారానికి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని ఆధ్వర్యంలో ఇండోనీషియా నెదర్లాండులు సంప్రదింపుల సాగించాలని ఈ తీర్మానంలో కోరబడింది.

గోవా, డయ్యూ, డామన్ సమస్యలు

చర్చించుటకు ప్రతిమాసం ప్రముఖపౌరుల సమావేశం

పాంజిమ్, జనవరి 10

స్తంభించిపోయిన పోర్చుగీసుశాసన మండలి సభ్యులతో నవా 25 గురు ప్రముఖపౌరుల సమావేశము నిన్న జరిగింది.

గోవా, డామన్, డయ్యూ మిలిటరి గవర్నర్ మేజర్ జనరల్ కె.పి. కాండెత్ సమావేశంలో మాట్లాడుచు మాజీ పోర్చుగీసువలసలసమస్యలుఏవో ఆ సమస్యలను అధికారులుఏవిధంగా ఎదుర్కొంటున్నారో, ప్రజాభిప్రాయమేమిటో తెలుసుకొనుటకు ప్రతి మాసం యిట్టి ప్రముఖపౌరుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని కాండెత్ చెప్పారు.

మున్సిపల్ సిబ్బందికి సంక్రాంతి అడ్వాన్సులు

హైదరాబాదు, జన 10

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌చే కామాటీలకు కామాటాన్‌లకు, భంగీలకు పొంగల్ మరియు పాఖాన్ పండుగల సందర్భంగా, పండుగ అడ్వాన్సులను ఇచ్చుటకు ఉత్తర్వులు ఇవ్వబడినవి.

జీతాలస్కేళ్ళ రెండవ సవరణనమసరించి రావలసిన బాకీలను కూడా ఇవ్వాలనిమునిసిపల్ సహకారయూనియన్ కోరినది. మున్సిపల్ విభాగ అధికారులద్వారా పండుగ అడ్వాన్సులు కావలసినవారు దరఖాస్తులు పెట్టుకోవచ్చును.

గని కార్మికుల ప్రావిడెంటు ఫండ్ పథకం అమలు

శ్రీ టి. బి. విఠల్ రావు ప్రకటన

హైద్రాబాద్, జన 10

భారత గనుల కార్మిక సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి బి. విఠల్ రావు యిటీవల చేసిన ఒకప్రకటనలో కేంద్ర కార్మికమంత్రి యీనెల 1వ తేదీనుంచి బొగ్గుగనులలో పని చేసే కార్మికులకు యేర్పాటు చేసిన ప్రావిడెంట్ పథకం క్రిందగనుల యజమానులుయిచ్చేవిరాళంమొత్తము ఎనిమిది ముప్పావువంతులు పెంచబడుతుందని యిచ్చివహామీ దేశములోని 4 లక్షల మంది గనికార్మికులకు అమలు పరచబడటంలేదని తెలిపారు. గనుల యజమానుల నుంచి వస్తున్న వత్తిడి కారణంగా కేంద్ర మంత్రి యీ సమస్యను ఇంతవరకు దాటవేయడం జరిగిందని శ్రీ విఠల్ రావు తమప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రావిడెంట్ ఫండ్ పథకం అమలు పరచుటకై యేటా గనుల యజమానులు రూ.60 లక్షలు మాత్రం భరించవలసివుంటుందని యీ సందర్భంలో ప్రభుత్వంనుంచి ఒక కోటిరూపాయలు అదనముగా వస్తుందని ఆయన వివరించారు. ప్రావిడెంట్‌ఫండు పథకంలో విరాళాల పెంపు చేయుటకు పూనుకొనకుండా కార్మికులను జాతీయ పొదుపు ఉద్యమం కొరకు విరాళాలివ్వనలసిందని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేయటంలో అర్థంలేదని వీరన్నారు.

...—

అఖిలభారత మాహేశ్వరీ మహాసభ

హైదరాబాదు, జన 10

ఢిల్లీలో ఈమధ్యజరిగిన 15వ అఖిల భారతమాహేశ్వరీ మహాసభ యొక్క సదస్సులో పాల్గొని శ్రీ రామకృష్ణ ధూత్ హైదరాబాదుకుతిరిగివచ్చారు. భారతదేశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త సంఘసంస్కర్త శ్రీ శివరతన్ జీ మెహతా అధ్యక్షతన సేఠ్ జుగ్‌లాకిశోర్ బిర్లా ఈసదస్సుకు ప్రారంభోత్సవము చేశారు.

అఖిలభారత మాహేశ్వరీ మహాసభ ప్రధానకార్యదర్శిగా శ్రీధూత్ ఎన్నుకోబడినారు. దాని ప్రధాన కార్యాలయము "సర్వోదయ" 451, హార్డికర్ బాగ్, హిమాయత్‌నగర్‌లో కలదు.

(ఎ-ఎన్-ఎస్-)

.....

జాగీర్దార్ల ఋణ పరిష్కార మండలి

హైదరాబాదు, జన 10

హైదరాబాదు సివిల్ సర్వీసు నియమావళి ప్రాథమిక నియమావళి క్రింద ప్రభుత్వం జాగీర్దార్ల ఋణ పరిష్కార మండలి అధ్యక్షుడిని శాఖాధిపతిగా ప్రకటించింది. ఆయన కార్యాలయాన్ని "ఎ" తరగతి కార్యాలయముగాకూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈఉత్తర్వులు 1956 నవంబరు 1వ తేదీ నుంచి అమల్లోనికి వచ్చినట్లు పరిగణించడ మవుతుంది. అన్ని వ్యవహారాలకూ యీ ఉత్తర్వులు వర్తిస్తాయి.

ప్రధాని నెహ్రూతో పాక్ విద్యా మంత్రి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10

పాకిస్తాన్ విద్యా మరియు కాశ్మీర్ వ్యవహారాల మంత్రి అఖ్తర్ హుసేన్ నేటి ఉదయం విదేశాంగ వ్యవహారాల మంత్రాలయంలో ప్రధాని నెహ్రూను అరగంటసేపు కలిశారు. వీరి సమావేశానికి రాజకీయ ప్రాధాన్యం ఏమీ లేదు. అఖ్తర్ హుసేన్ కామన్ వెల్త్ విద్యామంత్రుల సమావేశంలో పాల్గొనడానికి ఇక్కడికివచ్చారు. వీరు కాశ్మీర్ సమస్యను గూర్చి చర్చించలేదు.

కాంగోకు ఇండోనీషియా సైనికులు

న్యూయార్కు, జన 10

అనతికాలంలో ఇండోనీషియా కాంగోలో సమితి ఆధ్వర్యంలో పని చేయడానికి 11 వందల సైన్యాన్ని పంపనున్నది పశ్చిమ న్యూగినీసమస్య నలుగుతున్నందున ఇండోనీషియా కాంగోకు తన సైనికుల పంపడానికి కొంతకాలం పట్టవచ్చును.

ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల క్రీడా పోటీలు

దేవరకొండ, జన 10

దేవరకొండ సమితి ప్రాథమికపాఠశాలల విద్యార్థులఆటలపోటీలను యీ నెల4వ తేదీన శ్రీజి.ఎస్.రెడ్డి (జిల్లాపరిషత్ అధ్యక్షులు) ప్రారంభించారు. 6వ తేదీన ఆటలపోటీలు ముగిసినవి. శ్రీ ఎమ్. రంగారెడ్డిపంచాయతీసమితిఅధ్యక్షులు విజ్ఞాన భవనములో ఆటలలో గెలిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు పంచిపెట్టారు. హైస్కూలు మైదానములో ఆటలపోటీలు జరిగినవి. మైదానము రంగు రంగుల తోరణములతోను, కనుల కింపయిన ఆర్చిలతోను అలంకరించ బడినది. శ్రీ యుతులు భవానీశంకర్, శ్రీశైలం, సయ్యద్ హుస్సేన్, హసన్ ఖాన్, రాంచంద్రం, జహాంగీర్ ఖాన్ మున్నగు అలంకరణ కమిటీ సభ్యులకృషినివలువురు మెచ్చుకొన్నారు. అలంకరణ కమిటీసభ్యులకు శ్రీ ఎం.రంగారెడ్డిపంచాయతీ సమితి అధ్యక్షులు ప్రత్యేక బహుమతి ఇచ్చారు.

విజ్ఞానభవన్‌లో సెమినార్

ఈ నెలవ తేదీన విజ్ఞాన్‌భవన్‌లో శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు దేవరకొండసమితి) అధ్యక్షతన "నిర్బంధవిద్యాసెమినార్" జరుపబడినది. సెమినార్‌లో సమితి ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు. శ్రీవి.పి. రాఘవాచారిశాసనమండలి సభ్యులు నిర్బంధవిద్యపై దీర్ఘముగా ఉపన్యసించారు. శ్రీపి.సద్గురుప్రసాద్ (కార్యదర్శి ఉ.సం॥ దేవరకొండసమితి) కృత

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శుక్రవారం జనవరి 12

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్: అండాళ్ తిరుప్పావై, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము, 7.30 ఎమ్. సీతారామానుజాచారి, 8-00ఆం-వా, 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 శాస్త్రీకుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1-30 బాపూరావ్ జోషీ: ఖయాల్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2 20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీతకచేరి (మద్రాసునుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 స్వతంత్ర జీవనము (వాటిక), రచన: మంజూశ్రీ, 9-45 ఆశాభోసలకుల్కర్ణి: గీత్ భజన్, 10-00 శంకర రావు నిజాపూర్కర్: వేణువు, 10-10 బాపూరావ్ జోషీ: ఖయాల్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె. 7.45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 రేడియో సంగీత గోష్ఠి, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 ఎమ్. సీతారామానుజాచారి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 విజయవాడ వలె, 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

867. 1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం. 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము (హైదరాబాద్ నుండి రిలే), 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 శాస్త్రీకులకార్యక్రమం 1-00 అరిపిరాల సత్యనారాయణ మూర్తి: వయొలిన్, 1-30 లలితసంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత కచేరి (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 వారాయణ దాస్ కృతులు, 9-30 నాటిక, (హైద్రాబాదు నుండి రిలే), 9-45 అరిపిరాల సత్యనారాయణ మూర్తి: వయొలిన్. 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మేలైన ఫలసాయం పొందుటకు నిరంతరం నీరు అందించే మేటి సాధనం.

కిర్లోస్కర్

ఎలెక్ట్రిక్ పంపు సెట్లు



నుండి 10 హార్సు పవరు వరకు డోంట్రీ ఎనర్జీడ్ మోటార్లతో

మీరు చేసే పైరు ఏదైనా సరే-చెరకు, వసువు లేక గోధుమ ఏదైనా సరే దానికి సరియైన నీటి సరఫరా అవసరం. అయితే అందుకు మీరు చింతపడ నక్కరలేదు. ఈ పనిని కిర్లోస్కరు పంపింగ్ సెట్లు చక్కగా నిర్వహిస్తాయి. కిర్లోస్కర్ పంపు సెట్లు శాస్త్రీయ పద్ధతిపై నిర్మింపబడినవి, గట్టివి, అందుకని అవి ఏళ్లతరబడి ఎట్టి యిబ్బందులూ పెట్టకుండా పనిచేస్తాయి. ప్రభుత్వపుడు పథకం కింద కూడా యివి లభిస్తాయి. సరియైన పంపు ఎన్నికకు కావలసిన సాంకేతిక సలహా దయచేసి, వివరాలకొరకు మీకు దగ్గరలోవున్న మా అథరైజ్డ్ డీలరుకు కాని మాకు కాని వ్రాయండి

కిర్లోస్కర్ బ్రదర్స్ లి. కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి

STUSA KTL1/

బ్రాంచి ఆఫీసు:- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్. 888/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం-ప్ర)

STUSA KTL 1/61.

తప్పక దర్శించండి

ఆబిడ్ రోడ్ లోని మూసా బిల్డింగ్స్ నందు 14-1-1962 ఆదివారము గొప్పవేలం

హైదరాబాద్ నవాబుల భవనములనుండి సేకరించిన అమూల్య వస్తువులు గలవు.

క్యూరియోస్, పూర్వపు చైనా పాలరాయి, కంచు విగ్రహములు, ఇంగ్లీషు క్రాకరీ, కట్లరీ, గ్లాస్ వేర్, ఇ పి. వేర్, చాందిలిరీలు, బ్యాస్కెట్లు, తివాచీలు. డ్యూరీలు, పియానో రిఫ్రిజిరేటర్, ఎలక్ట్రిక్ పంఖాలు, ఇనుప పెట్టెలు అనేక రకముల అలంకరణ వస్తువులు, మరియు అందమైన, స్టీల్ ఉడెన్ ఫర్నీచర్ గలదు.

తనిఖీ జనవరి 12, 13 తేదీలు

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ప్రభుత్వ ఆక్షనీర్

బ్రాంచి, మూసా బిల్డింగ్. ఆబిడ్ రోడ్, ఫోన్: 4849

సంక్రాంతి పండుగకు

రామ్‌డ్రెసెస్ కొనండి

TRADE MARK

నూతనత్వమునకు- అందమునకు- సరసమైన ధరలకు తగినవి.

షర్టు, బుష్‌షర్టు (మరియు 100% ఇ. సి. ఇ. టెరిలైన్) ఫ్రాక్స్, బాబాసూట్స్, పుల్ స్వెట్టర్స్, లేడీస్ & జంట్స్ దుస్తులు ప్రత్యేకస్టాకు గలదు.

దయచేయండి: రామ్ డ్రెసెస్

సుల్తాన్ బజార్ క్రాస్- హైద్రాబాద్. (A. A.)

ఫిల్ములకు ప్రభుత్వ బహుమతుల పథకం

1962 ఫిబ్రవరి 1టివరకూ ఫిల్ముల పంపవచ్చని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10

1961 ఫిల్ములకు ప్రభుత్వ బహుమతుల పథకం క్రింది ఫిల్ములను పోటీకి 1962ఫిబ్రవరి 1టవ తేదీ వరకూ పంపవచ్చునని కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ ఒక పత్రికాప్రకటనలో తెలియ జేశారు. ఆప్రకటనలో ఇంకా ఇలా ఉంది:-

భారతీయఫిల్ములు, ఫిల్మస్క్రిప్టులు మాత్రము పోటీకి పంపవచ్చును. 1961 జనవరి నుంచి డిసెంబర్ వరకూగల కాలములో ప్రదర్శన సర్టిఫికేట్లు పొందిన ఫిల్ములు ఆదేసంవత్సరములో తయారైనవి. ఫిల్ము స్క్రిప్టులకు మాత్రము యీపోటీ పరిమితమైనది. విద్యావిషయక ఫిల్ముల విషయంలో 16 మిల్లిమీటర్ల ఫిల్ములూ, 35 మిల్లిమీటర్ల ఫిల్ము స్క్రిప్టులకు మాత్రమే యీపోటీ పరిమితమై ఉన్నది. 2500 మీటర్ల పొడవుకు మించిన 35 మిల్లిమీటర్ల ఫిల్ములూ, 1,000 మీటర్లకు మించిన 16 మిల్లి మీటర్ల ఫిల్ములూ యీ పోటీకి కాలల చిత్రముగా పంపడానికి వీలులేదు.

రెండేసి ఫిల్ములను నిర్మాతగాని, ఆయన అధికారము పొందిన ఏయితర వ్యక్తిగాని ఉచితముగా పోటీకి పంపవచ్చును. హిందీ (హిందూస్థానీ, ఉర్దూ), గుజరాతీ, మరాఠీ, బంగాలీ, సింధీ, ఇంగ్లీషు, ఫీచరుఫిల్ములు, బొంబాయిలోని కేంద్ర ఫిల్ము సెన్సారుబోర్డు ప్రాంతీయ అధికారికిపంపాలి. బెంగాలీ, అస్సామీస్, ఒరియాఫిల్ములు కలకత్తాలోని కేంద్ర ఫిల్ము సెన్సారుబోర్డు ప్రాంతీయఉద్యోగికి, తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం ఫిల్ములు మద్రాసులోని కేంద్ర సెన్సార్ బోర్డు ప్రాంతీయ అధికారికి పంపాలి. డాక్యుమెంటరీ చిత్రాలు, కాలల ఫిల్ములు, విద్యావిషయక ఫిల్ములు, ఫిల్ము స్క్రిప్టులు బొంబాయిలోని కేంద్ర ఫిల్ము సెన్సారుబోర్డు ప్రాంతీయ అధికారికి పంపాలి.

నిర్ణీత దరఖాస్తు ఫారములలో ఫిల్ము పేరు, గేజి, భాష, పొడవు, నిర్మాత పేరు, దర్శకుని పేరు, ప్రధాన నటీనటులు, సర్టిఫికేటు సంఖ్య, తేది, విడుదల తేదీలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలి. నిబంధనల ప్రతులు కేంద్ర ఫిల్ము సెన్సారుబోర్డు ప్రాంతీయ అధికారులవద్దనుంచి పొందవచ్చును. —

డబ్బింగుఫిల్ము, మరొక ఫిల్ము రీసేకు లేక అనుసరణ అయితే పోటీకి పరిశీలించబడదు. ఈ క్రింది వాలుగు ఫీచరు ఫిల్ము, డాక్యుమెంటరీ, కాలల ఫిల్ము, విద్యావిషయక ఫిల్ము - ఏదో ఒకటైతేనే పోటీకి స్వీకరిస్తారు. అఖిల భారత బహుమతి పొందిన ఫీచరు ఫిల్ముకు ప్రాంతీయ బహుమతికి అర్హత లేదు.

బహుమతి పొందిన ఫిల్ములను భారత ప్రభుత్వం ఏర్పాటుచేసే ఫిల్ము ఉత్సవములో ప్రదర్శిస్తారు.

.....

అష్టగ్రహ కూట అరిష్ట నివారణకు శాంతియజ్ఞం

వరంగల్ లో

వరంగల్, జనవరి 10

వరంగల్ శ్రీ హీరాచందువున్నం చంద్ గారి గిర్ని ఆవరణలో 1962 జనవరి 25 నుండి ఫిబ్రవరి 4 వ తేది శ్రీ ప్లవ సంవత్సర పుష్య బ: 5 నుండి 30వ వరకు 11 దినములు అష్టగ్రహ కూట దుర్యోగ నివారక శాంతి మహా యజ్ఞ మహోత్సవములు వైభవముగా జరుపనంకల్పింపబడినది.

ఇందు వారి వారి నామ గోత్రములతో 1008 సత్యనారాయణ వ్రతములు, 1008 గోపూజా మహోత్సవములు. లక్ష పుష్పకుమలార్చనలు, లక్ష తులసి అర్చనలు, లక్ష కుంకుమార్చనలు నవగ్రహ జప శాంతులు, వేదప్రబంధ పారాయణములు, స్తోత్ర పారాయణములు, లక్ష ఆజ్యస్వాహాకారములు, పురాణ ప్రవచనములు, శాస్త్ర గానములు, ఉపన్యాసములు, హరికథా కాలక్షేపములు, భజనోపదేశములు, సంగీత గోష్ఠి విశేషములు, సత్సంగ సమావేశములు, విశేష దీపోత్సవములు, భాగవత రామాయణ కాలక్షేపములు, సమష్టి అన్నదానములు, వినోద సన్నివేశములు మున్నగు కార్యక్రమములు జరుపబడును.

—

అంతర్జాతీయ పాలనలో కాంగో

25 ఏండ్లపాటు ఉంచడానికి ప్లాను సిద్ధము చేయబడిందని ఆరోపణ

ఎలిజబత్‌విల్లి, జనవరి 10

కాంగోను 1962 నుండి 1987వరకు అనగా 25 సంవత్సరాలపాటు ఒక అంతర్జాతీయ కౌన్సిల్ పర్యవేక్షణలో ఉంచడానికి పథకము సిద్ధము చేయబడిందని కటాంగా విదేశాంగ మంత్రి ఎవరిస్టెంబా ఇక్కడ తెలిపాడు.

ఎగ్జిబిషన్ థియేటర్ లో జరిగిన బిల్-కోరా బొమ్మలాట (అమెరికన్ పపెట్ షో) డేలీజోన్స్ లాకర్ అను జానపదకథా ప్రదర్శనంలో ఒకదృశ్యం.

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ పత్రిక యువజనగోష్ఠి

ఇండియాతోసహా అనేక దేశాల యువప్రతినిధులు

న్యూయార్కు, జనవరి 10

వార్షికంగా ఇక్కడన్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రికవారు నిర్వహించే గోష్ఠిలో ప్రపంచం నలుమూలలనుంచి వచ్చిన 87 మంది యువజనులు పాల్గొంటున్నారు. వీరిలో తిరువనంతపురానికి (కేరళ) చెందిన సి. కె. కోషికూ ఉన్నారు.

ఇక్కడికి సమీపాన ఉన్న బ్రాక్స్ విల్ లోని సారా లారెన్సు కాలేజీలో కోబర్ హౌస్ లో బుధవారంనాడు ఆ గోష్ఠి ప్రారంభమైంది.

మార్చి28వ తేదీని ఈ గోష్ఠిలో అంతర్జాతీయ వ్యవహారాలపై చర్చ జరగటంతో ఇది పూర్తి అవుతుంది. ఆ లోపుగా ప్రతినిధులు వేర్వేరుగా మూడు అమెరికన్ కుటుంబాలతో కొంతకాలం గడిపి, ప్రెసిడెంటు కెన్నెడీని వాషింగ్టనులో కలుసుకొంటారు.

ప్రస్తుత పరిచయ కార్యక్రమం పూర్తికాగానే, ప్రతినిధులందరూ జనవరి మొదటి తేదీని "యువజన కార్యక్రమం"లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కొలంబియా బ్రాడ్ కాస్టింగ్ కంపెనీవారు దేశవ్యాప్తంగా టెలివైజు చేస్తున్నారు.

జనవరి 20 మొదలు ఫిబ్రవరి 10 వరకూ వారందరూ న్యూ జెర్సీలోని కుటుంబాలవారికి అతిథులుగా ఉంటారు. ఇక మూడవ ఆతిథ్యం ఫిబ్రవరి 28 మొదలు మార్చి 17వ తేదీలోపుగా వారు న్యూయార్కు నగరంలో కొన్ని కుటుంబాల నుంచి పొందుతారు. వాషింగ్టన్ నగరాన్ని, టెనెసీ వ్యాలీ అథారిటీని సందర్శిస్తారు.

ఆ యువ ప్రతినిధులందరూ మార్చి 17వ పాఠాలారెన్సు కాలేజీకి తిరిగి వచ్చి, ఒకవారం రోజులపాటు తాము పాల్గొన లోతున్న గోష్ఠికి తగిన ఏర్పాట్లు చేసుకొంటారు. ఆ గోష్ఠికి అనంతరం వారంతా ఆగోష్ఠిని గురించి, అమెరికాలో తమ అనుభవాలను గురించి ఒక వారం రోజులు ఇష్టాగోష్ఠి సమావేశాలు జరుపుతారు.

ఈ ఏడాది జరిగే గోష్ఠిని గురించి న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ ఇలా వ్రాసింది. "ఆ ప్రతినిధులకు మాటక్కసంస్కృతిని గురించిమాత్రమే తెలియచెప్పడం. ఈ గోష్ఠి మూలముగా ఈ యువతీయువకులు, ఇతర దేశాలలో తమ సహాధ్యాయుల దృక్పథమేమిటో తెలుసుకోగలరు. పాతఅపోహలకు స్వస్తి చెప్పగలరు."

ఒక కృత్రిమ సమతా భావము కోసం యథార్థంగా ఉన్న తేడాలను మసిపూసి మారేడుకాయచేయటాన్ని ఆ గోష్ఠికి చెందిన వక్తృత్వనాయకులు ప్రోత్సహించరని ఆ పత్రిక వ్రాస్తూ "అంతర్జాతీయ అవగాహన వృథా కానేరదనీ, ఉమ్మడి మానవ సమస్యలు అళయాలు జాతీయ అవధులను ఐక్యం చేయగలవనీ, సాంస్కృతిక వ్యత్యాసాలను అధిగమించ గలవనీ" ఇంతకు పూర్వం జరిగిన యువజన గోష్ఠుల మూలముగా వెల్లడయింది" అన్నది.

...—

బ్రిటన్ నుండి జర్మనీ ఆయుధాల కొనుగోళ్లు

బాన్, జనవరి 10

బ్రిటన్ నుండి జర్మనీ ఆయుధాల కొనుగోళ్ళను అధికం చేయడానికి బ్రిటన్ ప్రధాని మాక్మిలన్ తో జరిపిన చర్చల అనంతరం డా॥ కోనార్డు అడినోవర్ అంగీకరించాడు.

ఇరువురూ నిన్న బెర్లిన్ సమస్య, జర్మనీ సమస్య, ఐరోపా ఉమ్మడి మార్కెట్ వ్యవహారం చర్చించారని తెలుస్తున్నది.

—

హోలెండ్ రైలు ప్రమాదం

మృతులసంఖ్య 100

హోర్డెన్, జన 10

మొన్నటి ఉదయం ఇక్కడికి సమీపాన పొగమంచులో రైళ్లు ఢీ కొన్న ప్రమాదమందు మృతులసంఖ్య 100కు పెరిగింది.

రాకపోకలు

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. విరంగారెడ్డి జనవరి 11 వ తేదీన ఉదయం 7 గంటలకు బయలుదేరి నిజామాబాదు, బోధన్, నవీపేటలకు వెళ్ళి అదే రోజు రాత్రి 10-30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు జనవరి 15 వ తేదీన రాత్రి 10-50 గంటలకు రైలుదేరి ఏలూరు వెళుతారు. తరువాత పెద్దపాడు, చింతలపూడి, తాడేపల్లిగూడెం, గణపవరం, అకివీడు, భీమవరం, వీరవాసరం, పాలకొల్లు, దొడ్డిపట్ల, ఆచంట, మార్టేరు, అత్తిలి, పెనుమర్తి, తణుకు, పెరవలి, తాళ్ళపూడి, కొవ్వూరు, గోపాలపురము, అన్నదేవరపేట, పోలవరం, కోయలగూడెం, ఐంగారెడ్డిగూడెంలలో పర్యటించి జనవరి 22 వ తేదీన ఉ॥ 10-50 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

లఘు పరిశ్రమలు, ఎక్సైజుశాఖల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ జనవరి 11 వ తేదీన మధ్యాహ్నము 2 గంటలకు రైలుదేరి నల్గొండ వెళ్లి అదే రోజు రాత్రి 11-30 గంటలకు రాజధానికి తిరిగివస్తారు. ఆయనతిరిగి 18 వ తేదీన మధ్యాహ్నం 2-30 గంటలకు రైలు దేరి రామన్నపేట తాలూకా మోతుకూరు వెళ్ళి అదే రోజు రాత్రి 11-30 గంటలకు నగరానికి చేరుకుంటారు.

శ్రీ లక్ష్మణ్ తిరిగి జనవరి 15 వ తేదీన ఉ॥ 7 గంటలకు రైలుదేరి నకిరెకల్ వెళ్ళి మర్నాడు హైద్రాబాద్‌కు వస్తారు.

—

రెఫ్రెషర్ కోర్సు

హైద్రాబాదు, జనవరి 10

ఆంధ్రప్రదేశ్ తయనివారణ సంఘంవారు వైద్యవృత్తిలో నున్నవారి ప్రయోజనార్థం 1962 ఫిబ్రవరి 2వ తేదీనుంచి 27వ తేదీవరకు తయ్యవ్యాధిపై స్వల్పకాలిక పోస్టుగ్రాడ్యుయేటు రెఫ్రెషర్ కోర్సును నిర్వహిస్తారు.

ఈ కోర్సులో చేరదలిచిన వారు పూర్తివివరాలకొరకూ, దరఖాస్తు ఫారంకొరకు హైద్రాబాదు- 27 బర్కత్ పూరాలోని ఆంధ్రప్రదేశ్ తయనివారణ సంఘం గౌరవ కార్యదర్శి డా॥ కె. పోమయ్య గారికి వ్రాయాలి. దరఖాస్తులను 1962 జనవరి 20వ తేదీవరకు అందజేయాలి.

—

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం

హైద్రాబాద్, జనవరి 10

గత డిసెంబరులో హైద్రాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ పుస్తకాలసంఖ్య 2,127 పుంది. కాగా 8450 పుస్తకాలను వారికి ఇవ్వటము జరిగింది.

ఈనెలలో 81,981 మంది పాఠకులు యీ గ్రంథాలయానికి వచ్చారు. వారికి 11,915 పుస్తకాలను గ్రంథాలయంవారు ఇచ్చారు.

కాలల విభాగానికి 2,321 మంది పాఠకులు రాగా 2,449 పుస్తకాలను వారికి ఇచ్చారు.

—

ఆల్ సెయింట్సు హైస్కూలులో విద్యార్థుల అడ్మిషన్లు

హైదరాబాదు, జన 10

ఆల్ సెయింట్స్ ఉన్నతపాఠశాలలో వచ్చేవిద్యాసంవత్సరముకొరకు ఇప్పటి నుండే విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వబడుచున్నవి. జనవరి 30వ తేదీ వరకు ఉదయం 7 గంటలనుండి 9 గంటల వరకు అడ్మిషన్ తీసుకొనబడుననిపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసినాడు. (ఎ.ఎన్.ఎస్.)

—

పారిశ్రామిక వివాదం

హైద్రాబాదు, జన 10

ఏలూరులోని మెసర్స్ కిలారం బ్రదర్స్ వారికి, నిహాన్. శాతరాజు అనే పనివానికీ మధ్య అతన్ని పనిలోనుంచి తీసివేసిన విషయంలో ఏర్పడిన వివాదాన్ని పరిష్కారంకొరకుగుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించారు.

స్థానికవార్తలు

హైద్రాబాదు రెడ్‌హిల్స్ లోని 11-5-44వ నెంబరు భవనంలో నున్న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయాన్ని హైద్రాబాదు సైఫాబాదులో ని 10-2-8వ నెంబరు భవనంలోకి మార్చారు. కొత్త భవనంలో జనవరి 8వ తేదీనుంచి ఈ కార్యాలయం పని చేస్తున్నది.

ప్రభుత్వ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, తమసమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు, ఈనెల 12వ తేదీన ప్రశాపగిర్జిలోతీలో ఒక బహిరంగ సభ జరుపుతారు.

వివిధ ఆర్గనైజేషన్ల ప్రతినిధులు సభలోమాట్లాడుతారు. రాష్ట్ర శాసన పక్షుల తరఫున మాజీ మంత్రి శ్రీ గోపాల్ రావు ఎక్కోటే, హిందూ మజ్దూరుసభ అధ్యక్షుడు శ్రీ బి.ఎన్. మహాదేవ్ సింగ్, గ్రాడ్యుయేట్ల తరఫున శ్రీ అతావుర్ రహమాన్, రోడ్డు రవాణా ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ మక్దుం మొహియొద్దీన్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి. ఉపాధ్యాయుల తరఫున శ్రీ వి.పి. రాఘవాచారి, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి.వి. కృష్ణా, మరియు శ్రీ జి. వెంకటస్వామి (ఐ-ఎన్-టి-యు-సి) సభలో ఉపన్యసిస్తారు.

.....

ఖమ్మం పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం

ఖమ్మం, జన 10

ఖమ్మం జిల్లాలోని వివిధ సమితుల ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు ది. 7-1-1962వ నయాబజారు స్థానికోన్నత పాఠశాలలో సమావేశమై యీ జిల్లా కార్యకర్తలను ఏకగ్రీవముగ ఎన్నుకొనిరి:

అధ్యక్షులు: ఇ. వెంకటేశ్వరరావు ఎం.ఎ.బి.ఎడ్ ఖమ్మం. ఉపాధ్యక్షులు: ఆర్. రంగారెడ్డి తిరుమలాయి పాలెం, ఎన్. భద్రయ్య (బూర్గుంపాడు), కార్యదర్శి, పి. రామబ్రహ్మం (మధిర), సహాయ కార్యదర్శులు; ఎన్. కృష్ణమూర్తి (చింతకాని), పి. భద్రయ్య (తిరుమలాయిపాలెం). కోశాధ్యక్షులు ఎ. వి. శర్మ (ఖమ్మం).

నేటి రాత్రి

యన్. వి. టి. వారి:

గులేబకావళి

కథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, లుమ్యేంద్రమణి, బాలకృష్ణ, పద్మనాభం, నల్లరామమూర్తి.

ప్రభాత్ - హైదరాబాద్.

అలంకార్ - సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-00, 9-30

రామా వరంగల్ శ్రీప్రభాత్ నిజామాబాద్

—విజయ రిలీజ్.

ప్రేక్షకుల కోర్కెపై

హైద్రాబాద్- అశోక్‌లో

రేపు సా॥2-30నుండి విడుదల

పి. వి. వి. ఎస్. ఎమ్స్:

భట్టి విక్రమార్క

(తెలుగు) కొత్త ప్రింటు

పి. వి. వి. ఎస్. ఎమ్. పిక్చర్స్ విడుదల.

పశుసంవర్ధకశాఖ సిబ్బంది జీతాల పెంపు

చేయాలని రాష్ట్ర వెటర్నరీ సంఘ సభలో డా॥ అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 10

1962 జూన్ నుంచి ఉస్మానియా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతాలకుచెందిన పశువైద్య వృత్తి కళాశాలలలో యం. వి. ఎస్ సిలోర్సు తరగతులు ప్రారంభించుటకు అవసరమయ్యేనిధి ద్రవ్యాన్ని సమకూర్చవలసిందని శ్రీ అహ్మదు హుస్సేన్ యీ 8న ఇక్కడ జరిగిన రాష్ట్ర పశువైద్య సంఘ వార్షిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పశువైద్య వృత్తిలో ఇక్కడ పట్టభద్రులైనవారు ఇతర రాష్ట్రములలో యీ వృత్తియందు ఉన్నత పట్టములు డిగ్రీలు పొందే అవకాశము కల్పించటము తగిలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారాయన.

రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు వార్షిక మహాసభను ప్రారంభించారు.

డాక్టరు అహ్మద్ హుస్సేన్ ఉస్మానియా పశువైద్య కళాశాల ప్రిన్సిపాలుగావ్యవహరిస్తూ ఈసంస్థ అధ్యక్షత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. పశుసంవర్ధకశాఖలో పశువైద్య కళాశాలలందు పనిచేసేవారి జీతాల గ్రేడులను పెంపు చేయాలని డాక్టరు అహ్మద్ హుస్సేన్ సూచిస్తూ ప్రస్తుతము వీరి జీతాలలో కనపడే వ్యత్యాసాలు మొదలైన వాటిని విపులీకరించారు. హైదరాబాదులోని వెటర్నరీ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ కేంద్ర పశుసంవర్ధకశాఖలకు అన్ని హంగులూ కల్పించాలని. సూచిస్తూ గ్రామీణ విశ్వవిద్యాలయము యేర్పాటుచేసే ప్రతిపాదనను ప్రస్తావించి దీనిని వెలుగొల్పటము చాల అవసరమన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారాయన.

రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు తమ ప్రారంభోపన్యాసములో డాక్టరు అహ్మద్ హుస్సేన్ పశువైద్య వృత్తికి చెందిన పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు తరగతులు మొదలైన వాటిని గురించి గ్రామీణ విశ్వవిద్యాలయ పరిశీలక సంఘము పరిశీలించగలదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

పశువైద్యశాఖ ఎదుర్కొంటున్న వివిధ ఇబ్బందులను సమస్యల మంచి చెడులను ప్రభుత్వ స్థాయిలో పరిశీలించటం జరుగుతుందని ఆయనచెప్పారు.

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. కృష్ణమూర్తి, పాలవరభర పథకం ప్రత్యేక అధికారి డాక్టరు డి.సంజీవరెడ్డిసభలో ప్రసంగించారు. శ్రీ జి. జి. వెంకటరత్నముకూడ ఉపన్యసించారు.

—...

ఫ్రాన్స్—ట్యునీషియా చర్చలు

ప్యారిస్, జన 10

బిజెర్టా సమస్య అనంతరం ఫ్రాన్స్, ట్యునీషియాలు, మంత్రుల స్థాయిలో తిరిగి చర్చలను జనవరి 15 నుండి ప్రారంభించనున్నట్లు అధికారిక ప్రకటన వెల్లడించింది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం.4412

హైద్రాబాదు, జనవరి 10

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	50-00 53-00
గుజ్జులు	54-00 56-00
నెం. 19 నెంబర్లు	50-00 55-00
దొడ్డు బియ్యం	48-00 50-00
గర్కులు	49-00 51-00
వానకాలాలు	52-00 56-00
బంగారు తీగెలు	69-00 71-50
గొట్టెబియ్యం	42-00 46-00
24 నెంబర్లు	69-00 72-00
ఎస్.కె.కె. బియ్యం	69-00 71-00
కొత్తసాంబర్లు	58-00 65-00
పాతసాంబర్లు	69-00 82-00
కుసుమ బియ్యం	61-00 63-00
పచ్చజొన్నలు	82-00 85-00
చట్టి జొన్నలు	83-00 87-75
తెల్లజొన్నలు	39 00 44-25
పసుపు	122-00 133-00
కందులు పెద్దవి	39-50 43-00
కందులు చిన్నవి	33-00 36-00
మినుములు	60-00 64-25
సెనగలు	43-00 49-50
పెసలు	38-00 43-00
ఉలవలు	26-50 31-00
తెల్లం	28-00 36-00
మిరపకాయలు	78-00 135-00
చింతపండు	80-00 120-00
ఉల్లిగడ్డ	14-00 18-00
యెల్లిగడ్డ	85-00 100-00
తెల్లనువ్వులు	112-00 135-00
ఆముదాలు	66-00 68-00
ధనియాలు	51-00 59-00
కుసుమలు	48-00 52-50
యిలాతివల్కు పెద్దది	94-00 100-00
యిలాతివల్కు నం॥ 18	74-00 78-25
బన్సి గోధుమలు	68 00 69-00
శర్బతి గోధుమలు	55-00 61-00
పత్తిగింజలు	84 00 87 50
కందిపప్పు పెద్దది	57-00 59-00
కందిపప్పు చిన్నది.	48-00 50-00
సెనగపప్పు	52-00 58-50
మినపపప్పు	82-00 85-00
పెసరపప్పు	57-00 59-00
పల్కుమావె 10 కిలో	18.00 18-06
కల్నిపిండి	28-25 28-50
అనుములు	38-00 41-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

పొంగల్ కొరకు

NB

బనారస్ బెంగళూరు కంచి గద్వాల్

చీరలు

బ్లౌజు బట్టలు

సూటింగ్, షర్టింగ్, మరియు మిల్లు బట్టలు

నీలకంఠం బాలకిష్టయ్య

చేనేత బట్టల దుకాణం

కోఠి, సుల్తాన్

నేడే సా॥ 2-30 గం.
ప్రత్యేక మ్యాట్నీ :
సిపాయి కూతురు
శా॥ ఎన్‌టి రామారావు, జమున,
కమల్ హైదరాబాద్

జిల్లా తెలగ హాస్టళ్ళ సదస్సు

గుంటూరు, జనవరి 10

గుంటూరుజిల్లా తెలగ హాస్టళ్ళ సదస్సు అధ్యక్షుడుశ్రీవై అబద్ధయ్య జిల్లా సదస్సు రేపు తెలగహాస్టలు ఆవరణలో జరుగునని ప్రకటించాడు.

ఈ సదస్సులో రాష్ట్ర మంత్రులు మరి ఇతర ముఖ్యులు పాల్గొన గలరని ఆశించబడుచున్నది.

(ఎ.ఎన్ ఎస్)

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, జనవరి 10

ప్రారంభం	34—45
ముగింపు	34—42

రేపు సా॥ 2-30 నుండి మ్యాట్నీతో
గొప్ప విడుదల
విశ్వశాంతి పిక్చర్స్
స్త్రీజీవితం (తెలుగు)

తా: పద్మిని, శివాజీగణేశన్, రాగిణి, కన్నాంబ, తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్.

దర్శకత్వం:- ఆర్. ఎస్. మణి.

ఒకే వ్యాయం

కమల్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

—అన్నపూర్ణా విడుదల.

రెండు థియేటర్లలోను 12-1-62 తేదీన
జరిగే సంయుక్త
శతదినోత్సవ సందర్భమున
కుమారి జమున & శ్రీ జగ్గయ్య
స్టేజీపై కనుపించెదరు.
హైదరాబాద్ మూవీస్ వారి:
పెళ్లికాని పిల్లలు
సాగర్ హైదరాబాద్ 2-30, 6.00, 9-30. ఆటలు:
చిత్రా సికింద్రాబాద్ 6-00 మరియు 9-30.
మరియు
నాగేశ్వర్ - కొత్తగూడెం
వెంకటలక్ష్మి- ఖమ్మం.
—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం
అన్నపూర్ణా వారి

ఇద్దరు మిత్రులు

నాగేశ్వరరావు, రాజసులోచన, ఇ. వి. పరోజ.
దీపక్ మహల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9 30 గం॥
—నవయుగ రిలీజ్.

హైదరాబాదు-నాగపూరు రోడ్డులోనిపయిన్ గంగాబ్రిడ్జికి మరమ్మతులు

వెంటనే పూర్తిచేయాలని ఆదిలాబాదు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, జన 10

హైదరాబాదు-నాగపూర్ హాయివేస్ రోడ్డుకు సంబంధించిన పయిన్‌గంగా వంతెనకు సాధ్యమయినంత త్వరలో మరమ్మతులు చేయించవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని ఆదిలాబాదు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ విఠల్ రావు సమావేశములో చెప్పారు.

ఈవంతెన 1958 వ సంవత్సరంలో ప్రమాదానికి గురై దెబ్బతిన్నదని ఆయన పేర్కొన్నారు. దెబ్బతిన్న ఈ వంతెనను బాగుచేయించు విషయంలో యింతవరకు యెలాంటి చర్య తీసుకోలేదని వివరించి ఈ రహదారిపై శాశ్వాశ్వత రవాణా సౌకర్యాలు మహారాష్ట్ర ప్రభుత్వం వెంటనేకల్పించుటకు నిర్మాణశాఖ ఉపసంఘం ఒత్తిడి తేవాలని శ్రీ విఠల్ రావు సూచించారు.

పబ్లిక్ వర్క్స్‌శాఖ ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ బ్రిడ్జి భాగంలో మరమ్మతుల పని వెంటనే ప్రారంభం చేయబడుతుందని దీనిని పూర్తిచేయుటకు అవసరమయ్యే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

ఆదిలాబాదు జిల్లాపరిషత్తు ఒకటవ స్థాయీసంఘ సభ్యులు ఈనెల 8 న జిల్లా కలెక్టర్ శ్రీ కె.వి.ఎస్. సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశమై అసిఫాబాద్ తాలూకులోని పంచాయతీల పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలను వెంటనే అందజేయవలసిందని అక్కడి అభివృద్ధి శాఖాధికారిని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

సుంకాది గ్రామంలో అమలు జరుగుతున్న గ్రామీణ కుటుంబ ప్రణాళికకు చెందిన 2వ త్రైమాసికంలో జరిగినకృషిని స్థాయీసంఘ సభ్యులు సమీక్షించారు.

రేవాజీపేటలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను పరిశీలక నివేదికను అందజేయవలసిందని జిల్లా పరిషత్తు కార్యదర్శిని స్థాయీ సంఘము కోరింది. ఇంకా పరిషత్తుకు చెందిన ఆయాస్థానములలో రేడియో రూరల్ ఫోరంలను యేర్పాటు చేయవలసిందని బి. డి. ఓ కు సూచించారు.

గ్రామ సహాయక శిక్షణ శిబిరం

వంగమర్తి గ్రామంలో నిర్వహణ

నల్లగొండ, జన 10

నకిరేకల్ పంచాయతీ సమితిలోని వంగమర్తి గ్రామంలో ఇటీవల వ్యవసాయక గ్రూపు, గ్రామ సహాయక శిక్షణ శిబిరము మూడురోజుల పాటు నిర్వహించబడినది. వంగమర్తి, చిత్తలూరు మరియు మదలారం గ్రామాల నుండి 50 మంది ఈశిబిరంలో శిక్షణ పొందారు. ఈ శిబిరంలో వ్యవసాయ అభివృద్ధి, సహకారం, పశుసంవర్ధకం మరియు గ్రామ పంచాయతీ గురించి వివరించారు.

యువక శిక్షకులు బోధనా తరగతులకు ఉత్సాహంగా పాల్గొన్నారు.

(ఎ.ఎన్.ఎస్)

పేరుశనగ గింజల ఎగుమతి

ఇకపై అభ్యర్థనలు పరిశీలించబడవని ప్రకటన

బొంబాయి, జన 10

హెచ్.పి.ఎస్. వేరుశనగ గింజల ఎగుమతికై నిర్ణయించిన 20 వేల టన్నుల పరిమితి దాటాపు పూర్తి అయినందున యికపై వాటి యెగుమతికై వచ్చు అభ్యర్థనలు పరిశీలించబడవని ఎగుమతుల సంయుక్త చీఫ్ కంట్రోలర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన చేయబడింది.

.....

శ్రీహరికిషన్ అగర్వాల్ విడుదలకు సుప్రీంకోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జనవరి 10

నాగ్పూర్ హిందీ దినపత్రిక "రాష్ట్రధూత్" సంపాదకులు శ్రీహరికిషన్ అగర్‌వాల్‌ను తక్షణమే విడుదల చేయాలని సుప్రీంకోర్టు నిన్న తీర్పునిచ్చింది.

ప్రత్యేక విదర్భ రాష్ట్రవాదిఅయిన శ్రీ అగర్వాల్‌ను నెంబరోధకచట్టం క్రింద 1961 ఏప్రిల్ లో అరెస్టు చేశారు. ఆయన బొంబాయి హైకోర్టు తీర్మానముపై అపీలు చేసుకోగా సుప్రీంకోర్టు యీ తీర్పునిచ్చింది.

పర్వదినాలలో మాట్లాడే తపసి

సంగడిగుంట దాపులలోని పొలాలలో మకాం

(స్వ. విలేఖరి)

గుంటూరు, జన 10

గుంటూరు, సంగడిగుంట పొలాలలో ఇటీవల ఐదు మాసాల నుంచి కంచర్ల పిచ్చయ్య అను నొక వ్యక్తి తపస్సు చేస్తున్నాడు. జనం అనేకమంది వెళ్ళి అతన్ని చూసి వస్తున్నారు. ప్రజా రామానికి మైలు తూరములో గల ఆదివారప్పాడు గ్రామానికి చెందిన శివబాల యోగి ఫొటో ఒకటి అతనిదగ్గర ఉన్నది. ఈ బాలయోగి అతనిగురువుఅని భావింపబడుచున్నది.

ఈ పిచ్చయ్యకు తండ్రి, చెల్లెలు, సోదరుడు ఉన్నారు. తండ్రి వృద్ధుడు. ఇటీవల వరకు సంసారభారాన్ని ఈ పిచ్చయ్యేవహించాడు. కొంతకాలం తాపీ పనివానిగా పనిచేశాడు. చాలా సంవత్సరాలు ఒక మండుల పాపులో ఉన్నాడు. ఒకసారి వారి గృహం అగ్ని కాహుతిఅయిందని కొంతవరకు సాంసారిక పరిస్థితులతో పిచ్చయ్య మనస్సు వికలమై ఒకసారి ఇంటిలోనుంచి వెళ్ళిపోయినాడని చెప్పబడుచున్నది.

అలా వెళ్ళిపోయిన వ్యక్తి, ఆయా ప్రాంతాలలో కొందరు యోగులను దర్శించాడనీ, అలాగే ఆదివారప్పాడులోని శివబాలయోగిని గూడ దర్శించి ఆయన ఆశీస్సులు పొంది తిరిగి గుంటూరు వచ్చినాడని చెప్పబడుచున్నది. సంగడిగుంట సమీపంలోని పొలాలలోనికి వెళ్ళి తపస్సు చేసికొనుట మారంభించాడు. వానలకుతడిసి ఎండకు బాధపడి కొన్ని నెలలు అవస్థపడ్డాడు. ఆరోజులలో కొందరు ఇతనిని పొలంలో కూర్చొని ఉండటం చూచి దగ్గరకుపోయి పిలిచారని కాని అతనుపలకలేదనీ అతరువాత రాళ్ళతో కర్రలతో కొట్టడం జరిగిందనీ కాని అతనికి స్పృహ రాలేదని పిమ్మట ఈవిషయం తండ్రికి తెలిసి ఆయన ఇక్కడికివచ్చి బలవంతాన ఇంటికి తీసికొనిపోయినట్లు చెప్పబడుచున్నది. రెండురోజుల అనంతరం ఈ పిచ్చయ్యకు స్పృహ వచ్చింది. గురువుగారి ఆజ్ఞచొప్పున నేను వెళ్ళి తపస్సు చేసికోవాలని చెప్పి ఇతను ఇంటిలోనుండి వెళ్ళిపోయి తిరిగి ఆ పొలాలలోకే వచ్చి తపస్సు ఆరంభించాడు. ఏలూరునుంచి ఒక భక్తుడు వచ్చి ఇతనికి గుడిసె ఒకటి చాలా గట్టిగా ఏర్పాటుచేసి అందులో ఒక మండపం కట్టించి వెళ్ళిపోయాడు.

ఈ యోగి అమావాస్య వాడు పొద్దుపోయిన తరువాత పౌర్ణమినాడు పొద్దుపోయిన పిమ్మట మాత్రమే మాట్లాడుతాడు. రోజు ఒక అరటిపండు, శానిపిపాలు త్రాగుతాడు. అనేకమంది జనంవచ్చి చూసి పోతున్నారు.

సంక్రాంతినాడు దుకాణాల ఉద్యోగులకు జీతంనష్టంలేకుండా సెలవు

హైదరాబాదు, జనవరి 10

1951వ సంవత్సరపు హైదరాబాద్ దుకాణాలు, వ్యాపారసంస్థల చట్టము క్రింద1962జనవరి14వ తేదీనసంక్రాంతి పండుగ కారణముగా యీ చట్టము అమలులోనున్న ప్రాంతములలోని దుకాణాలు, వ్యాపార సంస్థలలో పనిచేసే ఉద్యోగులందరికీ జీతముతో సహా సెలవు ప్రకటించారు. కాబట్టి దుకాణాలు, వ్యాపార సంస్థల యజమానులందరూ ఆతేదీన తమ వద్ద పనిచేసే ఉద్యోగులకు జీతము నష్టము లేకుండా సెలవు ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేయడమవుతున్నది. ఆ ప్రకారము చేయని వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటారు.

అమెరికాలోని కటాంగా సమాచార కేంద్రాధిపతి రాజీనామా

వాషింగ్‌టన్, జనవరి 10

అమెరికాలోని కటాంగా సమాచార కేంద్ర డైరెక్టర్ విసారద్దు అమెరికా విదేశీయాంగ శాఖ రద్దుపరచిందని తెలిసింది. డైరెక్టర్ మిరెల్ స్ట్రాయెలెన్సు అమెరికా ఉండుటకు విలుకల్పించబడిన యీ విసారద్దుకు కారణంఅతడుహద్దుమీరిప్రవర్తించుటే.

రేపు సాయంత్రం 4 గంటలకు గోలకొండలో జర్గు కుతుబ్ షాహీ వర్ధంతి

హైదరాబాద్, జనవరి 10

గోలకొండలో జర్గు కుతుబ్ షాహీ వర్ధంతి ప్రారంభోత్సవంలో ఉద్యోగులు పాల్గొనుటకు అనుమతించవలసిందని, విద్యాసంస్థ అధికారులకు, ప్రభుత్వ కార్యాలయాధికారులకు ప్రభుత్వము ఉత్తర్వులనిచ్చినది. (ఎ. ఎన్. ఎస్.)

వెనుకబడినవారి సంక్షేమానికి 35 కోట్లు

కేంద్రం తలపెట్టిన పథకాలు రాష్ట్రాలకు తెలియజేసినవైనం

న్యూఢిల్లీ, జనవరి 10

వచ్చే 5 సంవత్సరాలలో వెనుకబడిన తరగతులవారిసంక్షేమానికై కేంద్ర ప్రభుత్వం రూపొందించదలచిన పథకాలను కేంద్ర దేశీయాంగ మంత్రిత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

పథకాలకై రు. 35 కోట్లు ఖర్చు అగును. పథకాలనుగూర్చి ప్రణాళికా సంఘంతో యింతవరకే చర్చించుట జరిగింది.

సంక్షేమపథకాలలోపోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలకు అమితప్రాధాన్యమియబడిందని ఒక అధికార పత్రికా ప్రకటన చేయబడింది. కేంద్ర విద్యామంత్రిత్వము యీ ఉపకార వేతనాలకు ప్రతి సంవత్సరం దాదాపు రు. 325 లక్షలను మంజూరు చేస్తుంది. యీ మొత్తమేగాక మరో 570 లక్షలను 1966 వరకు ప్రత్యేకించాలని దేశీయాంగమంత్రిత్వము తలపెట్టింది.

మలినవృత్తుల్లోనున్న వారిఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచుటకు గూడ పథకం ప్రాధాన్యత యిస్తుంది. ఉత్తర ప్రదేశ్ కీలకయంలో అధిక మొత్తం రు. 27.99 లక్షలు కేటాయించబడును. రెండవ స్థానమాక్రమించు ఆంధ్ర ప్రదేశ్‌కు రు. 22.74 లక్షలుంటాయి. మొత్తం కేటాయింపు రు.145 లక్షలు.

షెడ్యూల్డుతెగలకొరకు కేంద్రపథకాల్లో కొండతెగల అభివృద్ధిబ్లాకులు, సహకారము, కొండతెగల పరిశోధక సంస్థలు ముఖ్యంగా వుంటాయి. అఖిల భారత స్వచ్ఛందసేవా సంస్థలకుగూడ యిందు నిమిత్తం సహాయమీయబడును. రాజ్యాంగ నిర్దేశ సూత్రాల ననుసరించి యీ పథకాలు అమలు పరచబడును.

ఆర్మూరులో పశుప్రదర్శన

(మావిలేఖరి)

నిజామాబాదు, జనవరి 10

ఈనెల 6వతేదీన ఆర్మూరులో పశుప్రదర్శనము ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యమున జరిగినది. ఈ ప్రదర్శనకు డిప్యూటీ డైరెక్టర్ (వ్యవసాయశాఖ) శ్రీ మాణిక్ రావు ప్రారంభోత్సవము చేశారు. పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ యం. గంగాధర్ రావు అధ్యక్షత వహించారు. డివిజనల్ ఆఫీసరు శ్రీఎం. ఎ. రషీద్ పోటీలలో నెగ్గిన పశువులు యజమానులకు బహుమతులు ఇచ్చారు. దాదాపు 8 వందల పశువుల పాల్గొన్నాయి. సాయంత్రం జరిగిన సమావేశములో పశుపోషణను గూర్చి పలువురు ఉపన్యసించారు. డా॥ కె. ఎన్. వాయుడు కృతజ్ఞతలతో సభ సమాప్తమైంది.

నాలుగువందల దొంగతనం

నిజామాబాదులోని హైదరాబాదు స్టేట్ బ్యాంకు శాఖలో యీనెల 8వ తేదీన ఒక వ్యాపారి 4 వందల పైచిల్లర జమకట్టుటకు కౌంటర్ దగ్గర నిలబడియుండగా ఒక అపరిచితవ్యక్తి మోసగించి మాయం చేశాడు. ఆ అపరిచితుడు వ్యాపారి దృష్టిని కౌంటర్ పైనున్న డబ్బును మళ్ళించి అంతా చేబట్టుక పారిపోయాడు.

రైల్వే వ్యాగెన్ల కొరత

నిజామాబాద్ ప్రముఖ వ్యాపార కేంద్రము రోజు 20 వేల బస్తాలు వడ్లు బియ్యం, 5 వేల యితర ధాన్యం యీ మార్కెటుకు బయటనుండి వస్తున్నాయి. ఇక్కడినుండి బియ్యము మరియు వడ్లు కేరళ, మద్రాసురాష్ట్రములకు పంపబడును. కాని రైల్వే వ్యాగెన్‌ల కొరత యుండుటచే ధాన్యాల ధరలు తగ్గుచున్నవి. సెంట్రల్ రైల్వే అధికారి 40 వ్యాగెన్లు ప్రతినిత్యం యివ్వగలమని ఇక్కడి మర్చంట్స్ అసోసియేషన్‌కు ఉత్తరం వ్రాశారు. కాని ఇలా లభించుటము లేదని మర్చంట్లు నిరసనగా ఒకరోజు సమ్మెజరిపినది మా పాఠకులకు విదితమే. ఇక్కడ వ్యాపారస్తులు లారీలపై పరకుల తీసుక వెళ్ళి కర్నూలు, మంచిర్యాల్, రాయచూరు, అదవుని లేగాక నిజామాబాదు సమీపమున నున్న డిచ్‌పల్లి, ఇందల్వాయి, ఉప్పల్ వాయి, నిర్మల్లి, అలిసాగర్ల నుండి వ్యాగెనులు నింపుచున్నారు. వ్యాపారస్తులకే గాక రైతులకు గూడ నష్టము కలుగుచున్నదనీ కేంద్రరైల్వే అధికారులయినా కల్పించుకొని తగు చర్య తీసుకోవాలని పలువురు ఆశిస్తున్నారు.

'నటశేఖర' డి.వి. సుబ్బారావు ద్వితీయ వర్ధంత్యుత్సవం సభలు

బందరు, జన 10

ఆంధ్రకేసరి హాలులో "జాతీయ సేవాసంఘం అధ్వర్యమున "నటశేఖర" డి. వి. సుబ్బారావుగారి ద్వితీయ వర్ధంత్యుత్సవం 7వ తేదీ ఉదయము 9గంటలకు ఆంధ్రకేసరి సంపాదకులు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి అధ్యక్షతను జరిగెను. శ్రీయుతులు కవి శ్రీరాం వీరబ్రహ్మం కోగంటి దుర్గామల్లిఖార్జున రావు, సి. వీరభద్రరావు, అడివిశివరావు, చిట్టూరి వెంకట సుబ్బారావు, శ్రీసుబ్బారావు నాట్యకళకు గావించిన అపార సేవను గురించిన్నీ వారి నటనాకౌశలము గురించిన్నీ ప్రశంసిస్తూ ఉపన్యసించి వారి ద్వితీయ పుత్రుడు చి॥ సుబ్రహ్మణ్యం గారు అచిరకాలంలోనే బందరులోనే గాక ఆంధ్రదేశములో తిరిగి తండ్రిగారివలె నటనాకౌశలము ప్రదర్శిస్తూ పేరు ప్రతిష్ఠా గౌరవాలు గడిస్తారని ఆశిస్తూ ఉపన్యసించిరి.

బుట్టాయిపేట హాలులో సాయంత్రము 6 గంటలకు ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ యాజమాన్యమున బుట్టాయిపేట హాలులో శ్రీ సన్నాల వేణుగోపాలరావు గారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు కాశీనాథుని పూర్ణమల్లిఖార్జునుడు, తె. సీ. శా. రామశాస్త్రి, విడియాల చంద్రశేఖరరావు, పి. వి. యల్. నరసింహారావుగార్లు శ్రీ సుబ్బారావు గారి గుణగణములను పేర్కొంటూ వారు నాట్యకళకు గావించిన సేవను నటకుడుగావుండి ఆంధ్రలో పలువిధముగ పేరు ప్రతిష్ఠలు సంపాదించినదీ వివరముగ చెప్పిరి.

ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ వారు పాండవ విజయంలో"కర్ణుడు-శల్యుని" సంవాదమున్నూ చిత్తనదీయములో నలబాహుకపాత్రల నుప్రదర్శించిరి.

ఈ కార్యక్రమంలో చివర అంశముగా నటరాజ శేఖరుల అభిమాన నాటక రాజమగు "హరిశ్చంద్రుని" ప్రథమ రంగము ప్రదర్శింపబడెను. ఇందు శ్రీ సుబ్బారావు గారి ప్రథమ పుత్రుడు శ్రీ డి. వి. జి. తిలక్ గారు తిమ్మర్సు మంత్రి కుమారుడు "గోవిందరాజు"గాను ద్వితీయ కుమారుడు శ్రీ డి. సుబ్రహ్మణ్యము గారు కృష్ణదేవరాయల శ్యాలకుడగు "విశ్వపతి"గను అద్భుతముగ నటించి తండ్రి శ్రీ సుబ్బారావుగారి యొక్క పోకడలు జ్ఞాపకం చేసిరి. (స్వ.వి)

ఆంధ్రా బ్యాంకు దావా

బందరు డిస్ట్రిక్టు మునసబ్ శ్రీమతి టి. కొటమ్మరెడ్డిగారు ఆంధ్ర బ్యాంకు

(మొదటి పేజి తరువాయి)

రు. 407 ల నుంచి 1956-57 లో రు. 575 లకు పెరిగింది.

1950-51 లో కన్న 1956-57 లో భోజనంఖర్చు శాతం తగ్గింది-1956-57 లో వ్యవసాయ కూలీ కుటుంబాల సగటువారి ఆదాయం రు- 426 కాగా సగటు ఖర్చు రు. 575లు. అంటే లోటు రు. 149 లన్నమాట. ఆస్తుల అమ్మకం ఇదివరకు పొదుపు చేసిన సొమ్ము వాడకంద్వారా యీ లోటు చాలాభాగం భర్తీ అవుతోంది.

1956-57లో తృణధాన్యాల రోజువారీ తలసరి వాడకం 0.54 శేరు.

1956-57లో వ్యవసాయ కూలీ కుటుంబాలలో సూటికి 66 కుటుంబాలు అప్పులలోవున్నాయి 1950--51 లో అట్టి కుటుంబాలు సూటికి 59 వున్నాయి. ఒక్కొక్క కుటుంబం తీర్చవలసిన సగటు ఋణం 1950-51 లోరు 59 లు కాగా 1956-57 లో రు. 102.

ఋణగ్రస్థ వ్యవసాయకూలీకుటుంబాల సగటు ఋణమొత్తం 1950-51 లో రు. 100 లు కాగా 1956,57 లో రు. 154 అయింది.

మొత్తం ఋణంలో 1956-57 లో సూటికి 60 వంతులు కుటుంబ ఖర్చులకయినదే, 1950-51లో అది సూటికి 76 వంతులుగా వున్నది. వ్యవసాయ ఖర్చులకు 1953-57లో సూటికి 18 శాతం, 1950-51 లో అది 9 శాతం. 1956-57 లో మొత్తం ఋణంలో సూటికి 52 వంతుల వడ్డీ వ్యాపారుల నుంచీ, సూటికి 15 వంతులు యజమానులనుంచీ, దుకాణదారుల వద్దనుంచీ సూటికి 33 వంతులు స్నేహితులు బంధువులవద్ద ఋణం చేశారు. ఇది 1950-51 లో వరుసగా సూటికి 40,27,33 వంతులుగా వున్నది.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జనవరి 8

బంగారం 10 గ్రాం	119-25
అశోక్ చీప్ ,,	119-75
వెండి	96-00
వెండి (1కిలో గ్రాంధర)	209-00
చిల్లర (10 గ్రాంలధర)	2-12

నిజామాబాద్ కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

నిజామాబాద్- (ఆంధ్ర ప్రదేశ్)

దిగువ సుదాహరించిన వివరముల పేర్కొను కంట్రాక్టు మరియు వేతనపు పద్ధతిపైన మా సుగర్ ఫ్యాక్టరీ (మెకానికల్) కు చీఫ్ ఇంజనీర్ పదవికి 20-1-1962 లోపు దిగువ సంతకము చేసినవారికి దరఖాస్తులు అందజేయవలెను.

(1) పేరు, అడ్రసు (పెద్దక్షరములలో) (2) తండ్రిపేరు (పెద్దక్షరములలో) (3) పుట్టిన తేది, వయస్సు (4) విద్యాయోగ్యత (ఎ) అకడమిక్ (బి) టెక్నికల్ (5) పూర్వానుభవము.

నోటు :-

(I) సుగర్ ఫ్యాక్టరీలలో ఇన్‌స్టాలేషన్ పనిలో అనుభవముగల ఇంజనీర్లకు ప్రాధాన్యత.

(II) నెల వేతనము రు. 700-1000.

(III) అర్హులైన వారి విషయములో ఎక్కువ వేతనము గురించి పరిశీలించబడును.

(IV) ఇంటర్‌వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు రెండవ తరగతి రైలు ఖర్చులు యివ్వబడును.

ఇంటర్‌వ్యూ ప్రదేశము, ఇతర వివరములు తరువాత తెలియజేయబడును.

(సం.) బి. శాయరెడ్డి
ప్రెసిడెంట్.

సంక్రాంతి పండుగకు ప్రత్యేకాకర్షణలు:

మా ప్రసిద్ధి కెక్కిన చేనేత చీరలు మరియు వస్త్రాల నుండి మీకు కోరు పండుగ దుస్తులు కొని అన్ని చేనేత మాలు వస్త్రాలపై 10% ప్రత్యేక రిబేటు అవకాశమును పొందండి.

మా ప్రత్యేకత :

గద్వాల మరియు వెంకటగిరి లేస్ చీరలు.
ధర్మవరం, ఆర్మూర్ మరియు పెద్దాపురం సిల్కుచీరలు.
సిద్దిపేట, ఉప్పాడ, ఉప్పరపల్లి మరియు కొత్తపల్లి బుటా చీరలు.
పోచంపల్లి అద్దకపు చీరలు.

ఆధునాతన పద్ధతులలో పోషీలకు అనుకూలమైన కొత్త డిజైనులు.
ఆకర్షక సమూనాల్లో రకరకాల వస్త్రాలు మంచి రంగుల్లో షర్టింగ్‌లు టస్సర్ సిల్కులు.

సందర్శించండి:

ప్రభుత్వ చేతివస్తువులు, కుటీర పరిశ్రమల ఎంపోరియం,
గన్‌ఫౌండ్రి, హైదరాబాద్.
మరియు
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలోని
ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ వారి శాల.

(సం) డైరెక్టర్, వాణిజ్య పరిశ్రమలశాఖ.

సెంట్రల్ రైల్వే
వైద్యశాఖ
సికింద్రాబాద్ డివిజన్

సెంట్రల్ రైల్వే, లాలాగూడ ఆస్పత్రికి 1-4-1962 నుండి ప్రారంభించబడి ఒక సంవత్సరము, 3 సంవత్సరములకు విడిగా ఆహారధాన్యముల సప్లయిచేయుటకు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌తో ప్రభుత్వ ఆస్పత్రుల ఆహారపదార్థముల సప్లయిచేయు అనుభవజ్ఞులైన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

ఉద్దేశించబడే టెండరుదాఖల్లో కోరబడిన డిపాజిట్ పైకం రు. 2,000/- (రెండు వేల రూపాయలు) డివిజనల్ పే మాస్టర్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నందు చెల్లించి, మణియార్డరు రసీదును మొదట్లోనే టెండరు వెంట జతపరుచవలెను. టెండరు అంగీకరించబడిన టెండరుదార్లు సంవత్సర కంట్రాక్టు విలువలో 10% సమానమైనట్టి డిపాజిట్ పైకము చెల్లించవలసియుండును.

టెండర్లు 31-1-1962 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు దిగువ వారికి అందజేయవలెను.

పూర్తి సమాచారము మరియు టైపు చేయబడిన టెండరు ఫారములు డి. ఎమ్. ఒ. కార్యాలయం, సెంట్రల్ రైల్వే ఆస్పత్రి లాలాగూడ నుండి దరఖాస్తుపైన రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి పొందవచ్చును.

ఎన్. డి. కామత్
డివిజనల్ మెడికల్ ఆఫీసర్ (1)
లాలాగూడ,
తేది: 8-1-1962

జనవరి 13 వ తేదీ శనివారం
బ్రహ్మాండమైన విడుదల
ఒక వ్యక్తి బొన్నాన్ని చాటేది నిష్కల్మష హృదయమే కాని రూపం కాదని వ్యక్తీకరించే అత్యుత్తమ సాంఘిక చిత్రం
సుభిక్ష వారి:
బికారి రాముడు

: తారాగణం :
* కాంతారావు
* పి. నాగభూషణం
* సి. ఎస్. ఆర్.
* రమణారెడ్డి
* జి. వరలక్ష్మి
* రాజసులోచన
* మీనాకుమారి
* సీత
* బుచ్చేంద్రుడు.

నిర్మాత: బి. ఆర్. నాయుడు.
రచన దర్శకత్వం: పాలగుమ్మి పద్మరాజు.
సంగీతం: బి. గోపాలం.

ఒకే వ్యాయం:
సాగర్ హైదరాబాద్ చిత్రా సికింద్రాబాద్ మార్కండేయ వరంగల్
—సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

Edited Printed and Published by N.Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printingpress Hyderabad A. d